Digitized in 2006
by
Thrinaina Informatics Ltd, Secunderabad, A.P., India.
(http://www.thrinaina.com)

From the original owned by
Sundarayya Vignana Kendram
and its partner Institutions

as part of the
British Library Endangered Archives Programme
supported by the
Lisbet Rausing Charitable Fund

Except for individual research purpose
any reproduction should be made with
written permission from the

Sundarayya Vignana Kendram,
1-8-1/B/25/A, Bagh Lingampally, Hyderabad - 500 044
Andhra Pradesh, India

COPYRIGHT STATEMENT

The copyright laws of the United States (Title 17, United States Code) and of India (Copyright Act of 1957) govern the making of photocopies or other reproductions of copyrighted material including foreign works under certain conditions. In addition, the United States extends protection to foreign works by means of various international conventions, bilateral agreements, and proclamations.

Under certain conditions specified in the laws, libraries and archives are authorized to furnish a photocopy or other reproduction. One of these specified conditions is that photocopy or reproduction is not to be used for any purpose other than private study, scholarship, or research. If a user makes a request for, or later uses, a photocopy or reproduction for purposes in excess of "fair use," that user may be liable for copyright infringement.

These institutions reserve the right to refuse to accept a copy order if, in their judgment, fulfillment of the order would involve violation of the copyright laws of the United States or India.

సోమనాథరావు, ఆదిపూడి, 1872-1941

విజయేంద్రవిజయము

కాకినాడ, 1911

Record no. 354

Sōmanātharāvu, Ādipūḍi, 1872-1941

Vijayēndravijayamu

Kākināḍa, 1911

Record no. 454

SUNDARAYYA VIGNANA KENDRAM
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

సోమనాథరావు, ఆదిపూడి, 1872-1941.

విజయేంద్రవిజయము / ఆదిపూడి సోమనాథరాయ ప్రణీతము.- 1. కూర్పు.- కాకినాడ : సుజనరంజనీ ముద్రాక్షరశాల, 1911.

79 p. ;19 cm.

Record no. 454

Sōmanātharāvu, Ādipūḍi, 1872-1941.

Vijayēndravijayamu / Ādipūḍi Sōmanātharāya praṇītamu.- 1. kūrpu.- Kākināḍa : Sujanarañjanī Mudrākṣaraśāla, 1911.

79 p. ;19 cm.

Record no. 454

35 mm microfilm

Image placement: IA (IIA) IB IIB   Date filming began:

సారస్వత నికేతనము

వేటపాలెం.

పుస్తకము పేరు [illegible]

గ్రంథకర్త [illegible]

పుస్తకము సంఖ్య [illegible]

రాజారామ మోహనరాయ్ లైబ్రరీ ఫౌండేషన్

వారి గ్రాంటుతో బైండింగ్ చేయబడినది.

ఫోన్ : 22531

శ్రీ గజలక్ష్మి పేపరుమార్టు, లాలాపేట గుంటూరు-3

సారస్వత నికేతనము. వేటపాలెం.

గ్రంథసంఖ్య. 3666 894.8117006

యీ గ్రంథమును యిందు క్రింద కనపరచిన గడువు లోపల
వాపసు యివ్వవలెను.



శ్రీ పిఠాపురము రాజాగారగు
శ్రీరాజా రావు వేంకటకుమార మహీపతి సూర్యారావు
బహద్దరుగారు.

శ్రీ

విజయేంద్రవిజయము.

ఆదిపూడి సోమనాథరాయ
ప్రణీతము.

మొదటికూర్పు 500.

కాకినాడ:
సుజనరంజనీ ముద్రాక్షరశాల.
1911.

Copy Right Registerd.

Price 12 Annas.

విన్నపము.

అభినవాంధ్రభోజుఁడనందగు శ్రీ పిఠాపురము రాజాగారు నూతనముగా నీసంవత్సరమునుండి యేర్పాటుఁజేసిన యాంధ్రప్రబంధపరీక్షకుఁ బంపునిమిత్తము మిక్కిలి యుత్సాహముతో నీ ప్రబంధమును రచించితిని. నాగృహకృత్యములయందుఁ గొన్ని యనివార్యములు తటస్థించినందున ఆగస్టు 5 వ తేదిని ప్రారంభించి యీ ప్రబంధమును 26 వ తేది రాత్రి 8 ఘంటలకు ముగింపఁగలిగితిని. కాని నియమితదినమునకంటె నొకదిన మాలస్యమైనందున నాయీ ప్రబంధమునకు నాపరీక్షలోఁ జేరు సౌభాగ్యము గలిగినదికాదు. కాఁబట్టి దీనిని నేను స్వతంత్రించి ముద్రింపించితిని. ఏలాగైననేమి శ్రీరాజాగారి ప్రకటనయే నాకీప్రబంధమును రచించుటకుఁ బ్రోత్సాహమును గల్గించినది గనుక నేనెంతయు శ్రీవారికిఁ గృతజ్ఞుఁడ నై యున్నాఁడను. దీనిం జదువువారు దీనియందలి గుణములనుమాత్రము గ్రహియించి దోషంబులను బరిత్యజింతురుగాక!

పిఠాపురము
1-9-11

ఇట్లు విన్నవించు
సజ్జనసేవకుఁడు
ఆ. సోమనాథరావు.

శ్రీ

విజయేంద్రవిజయము.

ప్రథమాశ్వాసము.

శ్రీకరుణా సుధారసముఁ • జిత్తసరోజమరంద ధారగా
శోకనివారణైకపరి • శుద్ధప్రసిద్ధ మహౌషధంబుగా
శ్రీకరధర్మసారముగ • స్త్రీపురుషాళి కభీష్టవృష్టిగా
లోకమున న్వదించినత్రి • లోకవిభూ! పరిభూ! మహాప్రభూ! 1

చ. అనికరుణా సముద్రుఁడగు • నప్పరమేశునిఁ బట్టభద్రుఁగా
నొనరిచి మానసంబునకు • నుండుతఱిన్ దదనుగ్రహంబునన్
ఘనకవితా సుధాలహరి • గ్రమక్రమమున్ముఖ గహ్వరమ్మునన్
గనదురు వేగవంతమున • ఖండనుగాఁ బ్రవహింపఁజొచ్చినన్. 2

ఉ. అందఱుఁ బ్రీతితోఁ జదివి • యార్యపద్యైకవిహారు లౌటకున్
సుందరకావ్యరత్నముల • సూరులు మెచ్చ రచించినట్టి వా
రందఱి పాదధూళికిని • హర్షముతోఁ దలనొగ్గి లోకులా
నందముతోఁ బఠింపనొక • నవ్యప్రబంధముఁ గూర్పనుండుచోన్. 3

ఉ. నీతిఁగథాచమత్కృతిని • నించి సుకావ్యముఁ గూర్పనత్తఱిన్
ప్రీతిని గౌరవింతునని • పీఠపురాధిపుఁ డాంధ్రపత్రికా
వ్రాతమున న్లిఖింపఁగని • భాషనుపుష్టినిఁ గాంచెనంచు నా
చేతమునన్ దలంచుచు వి • చిత్రగతిన్ రచియించితిన్ గృతిన్. 4

తే. ఇట్లుపరమేశుకరుణచేఁ ♦ గృతిరచించి
యాంధ్రలోకంబునకునెల్ల ♦ నబ్జమిత్రుఁ
డనఁగ నొప్పారుసూర్యరా ♦ యావనీంద్రు
కొల్వుమదిలోనఁగల్పించు ♦ కొనిముదమున. 5

సీ. శ్రీమంగమాంబాశ ♦ చీగర్భకలశర
త్నాకరజనితము ♦ క్తాఫలంబ
రావుగంగాధర ♦ రామరాట్సేవేంద్ర
పావనదివ్యత ♦ పఃఫలంబ
చిన్నమాంబాసతీ ♦ చిరసముపార్జిత
వరపరమేశసే ♦ వాఫలంబ
పద్మనాయకవంశ ♦ పారిజాతోత్పన్న
శ్రితజనావనసురు ♦ చిరఫలంబ
యమలభక్తిప్రపూతధ ♦ ర్మావలంబ
గురుజనస్తూయమానస ♦ ద్గుణకదంబ
దీనసంతాపశమనమ ♦ హానదంబ
సూర్యరాయా! పిఠాపురీ ♦ శుభఫలంబ. 6

తే. నీకుఁగరుణాసుధాబ్ధి త్రి ♦ లోకవిభుఁడు
సర్వశుభములఁ నిడఁగ నా ♦ శీర్వదించి
వింతఁగొల్చెదు విజయేంద్ర ♦ విమలచరిత
వినుతువినుమయ్య విమలవి ♦ వేకవిభవ. 7

క. అనుచు న్నృపతిపతిసంబో
ధనము న్గావించి పరమ ♦ తాత్పర్యముతోన్
వినయముదళు కొత్తంగా
వినిపించినయచ్చరిత్ర ♦ విధమెట్లన్నన్. 8

కథాప్రారంభము.

సీ. శ్వేతకిరీటమై ♦ చెన్నారునెద్దాని
శీర్షభాగమ్మున ♦ శీతనగము
ఆణిముత్తెమ్ముల ♦ హారమైయొద్దాని
కంఠాననొప్పుఁగం ♦ గాభవాని
కమనీయతరమైన ♦ కాంచియైయొద్దాని
కటిఁగ్రాలు వింధ్యన ♦ గంపుఁజాలు
చిత్రచేలంబయి ♦ చెల్వొందు దేనిపై
సర్వసస్యాఢ్యయౌ ♦ సారభూమి
దేనికాలూనుపీఠమై ♦ తేజరిల్లు
సింహళంబనుదీవి ద ♦ క్షిణమునందు
వీచికల దేని నిరువంక ♦ వీచువార్ధి
యద్ది భూమండలికి రాణి ♦ యార్యధాని. 9

క. ఇందుఁగల రాజచంద్రుల
నందఱ బవరాననోర్చి ♦ యార్జించినయా
నందమున మగధనేలెను
మందారాఖ్యుండు కీర్తి ♦ మందారంబై. 10

తే. ప్రజలపాలికి స్వర్గమై ♦ పరఁగునట్టి
పాటలీపుత్ర మనియెడు ♦ పట్టణంబు
దనకుఁ దగు రాజధానిగాఁ ♦ దనరుచుండ
గద్దె వహించెను మహిని నీ ♦ రాజరాజు. 11

చ. అతులపరాక్రమాది సుగు ♦ ణావళి కెంతయు మెచ్చి సాళ్వభూ
పతిసుత సర్వమంగళ వి ♦ వాహవిధిన్ వరియించె నానృపున్

బతి సతు లిద్దఱుం గలసి • పాయనిమైత్రి మెలంగుచుండ దం
పతు లన నిట్టు లుండవలె • బాపురె యంచువచించి రందఱున్.

ఉ. అంతఁ గృపావతంసుఁ డగు • నప్పరమేశుఁడు వారి కెంతయున్
సంతసమందఁ దేల్చ నొక • చక్కని కూఁతు నొసంగె దాని నిం
తింతనరాని ప్రేమమున • నిర్వురుఁ బెంచుచునుండి రంతలోఁ
గాంతకు సర్వమంగళకుఁ • గల్గెను దీరనిరోగ మక్కటా! 13

తే. అంతకంతకు వ్యాధి దా • నతిశయించి
రాజయక్ష్మముగ మాఱిన • రమణి యపుడు
మరణ మాసన్న మగుటను • మది నెఱింగి
చెంతఁ బాయకయుండెడు • కాంతుఁ జూచి. 14

ఉ. కన్నుల నీరునించి కర • కంజములన్ముకుళించి భక్తితో
నన్నుఁ గృతార్థఁ జేసితిరి • నాథ భవచ్చరణాబ్జసేవ నా
కెన్నఁడు గల్గు నింక నని • రేడ్వఁ దొడంగిన భర్త యార్తుఁడై
యెన్నఁగరాని శోకమున • నెంతయుఁ గుందుచు వ్రాలె నేలపైన్.

ఆ. అంత నచట నున్న • యమ్మహీకాంతుని
చెల్లెలైన భద్ర • చెంతఁ జేరి
వదినె యేమొ చెప్ప • వచ్చెనని యన్నది
వినుము లెమ్మనంగ • విభుఁడు లేచి. 16

క. పలుకవె మద్ధృదయేశ్వరి
పలుకవె నాప్రాణమేనిఁ • బడఁతీ యిత్తున్
బలుకవె నీకడ పలుకులు
నిలుకడతో వినెద నిదిగో • నిర్మలచరితా. 17

తే. అనుచుఁ గన్నీరు రాల్చెడు • నవనివిభునిఁ
జూచి పాదిగిట నున్నట్టి • సుతను జూపి

నాకుమాఱుగ దీనిని • నాథ నీవు
భద్రయునుగూడి పెంచఁగా • వలయుఁజుమ్ము. 18

తే. అనుచు నిలుగ్రుడ్లు వైచి యా • యతివ మిన్న
యసువులఁ దొరంగిపోయిన • యంతనుండి
భద్రయుం దారు లిరువుర • బ్బాలఁ గూర్మి
నరయుచుండిరి హర్షల • తాఖ్య నొసఁగి. 19

క. మఱుపెండ్లి యాడఁగోరక
ధరణీపతి తనదు పత్ని • ధర్మగుణములన్
నిరతముఁ దలఁచుచు బాలిక
నరయుచుఁ గాలమ్ము పుచ్చె • నహర్నిశములన్. 20

క. అన్యోన్యము వరియించిన
ధన్యాత్ముల ప్రేమఁ దెలుపఁ • దరమె యెవరికిన్
మాన్యులు వారె జగమ్మున
వన్యమృగమ్ములకుఁ బోల్ప • వలయు నితరులన్. 21

తే. తనకు మూఁడవమాసానఁ • దల్లిపోవ
రేయిఁ బవలును ప్రేమతోఁ • బాయకుండఁ
దండ్రియును మేనయత్తయుఁ • దన్నుఁ బెంప
వర్షములు నిండెఁ బంద్రెండు • హర్షలతకు. 22

ఉ. భద్రసమస్తసద్గుణ సు • భద్రయు రూపవిలాససంపదన్
భద్రయు భద్రజీవనసు • భద్రయు జ్యోతిష వైద్య గాన సా
ముద్రిక శిల్పవిద్యల స • ముద్రము నై పరిపూర్ణయౌవనం
బద్రిసమానధైర్యము స • మంచితభక్తియుఁ దాల్చి పొల్చుచున్.

క. అనుపమ సద్గుణగరిమన్
దనరం బతియగుట కొప్ప ♦ ధర్మవినోదున్
జనవినుత సత్యవాదున్
మనమున వరియించె నంగ ♦ మానవనాథున్. 24

చ. అతఁడు విరోధితండముల ♦ సాహవరంగమునం దెదుర్చుచో
శితతరసాయకం బొకటి ♦ శీర్షము నాటినఁ దత్క్షణంబునన్
నుతులు సెలంగ స్వర్గపురి ♦ నూతనవైభవలక్ష్మిఁ జేకొనన్
ధృతమతి నేగ జీవకళ ♦ దేహము దప్పి ధరిత్రి వ్రాలఁగాన్. 25

ఉ. అంతట భద్ర నాతనికి ♦ నాత్మసమర్పణఁ జేసి వైద్యమున్
సాంతముగాఁ బఠించి తన ♦ యాయువునెల్లఁ బరోపకారమం
దెంతయుఁ బ్రీతితో నునిచి ♦ యీశ్వరుఁ గొల్చుచునుండె భక్తితో
నింతటి బ్రహ్మచారిణి మ ♦ రెందును లేదనియార్యులెన్నఁగాన్.

తే. మనము నొకరికి నొసఁగిన ♦ వెనుక దానిఁ
గొనక యీశ్వరుఁ గొల్చు స ♦ ద్గుణగరిష్ఠ
లెంతయును ధన్యు లవ్వార ♦ లెల్లరకును
నిరుపమాదర్శ మూర్తులై ♦ నెగడుచుండ్రు. 27

తే. బ్రహ్మచర్యంబునం దిట్లు ♦ భద్ర దవిలి
హర్షలతకును సుగుణమ్ము ♦ లనుదినమ్ము
విద్యతోఁ బాటు కఱపుచు ♦ హృద్యరీతి
నన్నయింట వసించెఁ బ్ర ♦ సన్నమతిని. 28

ఉ. అంతఁ గళింగభూపుఁడు స ♦ మంచితకీర్తికలాపుఁ డాసతిన్
గాంతగఁ గైకొనందలఁచి ♦ కామితమున్ మగధావనీరమా
కాంతున కేకతమ్మునఁ బ్ర ♦ కాశముఁ జేసి యథార్థసత్కృతిన్
స్వాంతమునం బ్రహృష్టుఁడయి ♦ చయ్యన నేగెను స్వీయభూమికిన్.

శా. మందారుండిట భద్ర రాఁ బనిపితా ♦ మన్నించి మత్సోదరీ
సౌందర్యప్రతిభావిశేషములచే ♦ శౌర్యప్రభావంబుచే
మందారప్రతిమాన కీర్తియుతుఁడౌ ♦ మాన్యుండు నీహస్తమా
నందంబొప్పఁగఁ బట్టఁగోరెవినుమా ♦ నామాటఁ బాటింపుమా. 30

తే. సోదరీమణి నేఁడెల్లు ♦ మేదినీంద్రుఁ
బరిణయంబయి సుస్వయం ♦ వరమునందుఁ
బరమసౌభాగ్యవతివయి ♦ ప్రజ్వరిల్లి
కులమునకుఁ గీర్తిఁ దెమ్మనా ♦ పలుకు వినుము. 31

తే. పెద్దకాలంబు నీవిట్లు ♦ పెండ్లి లేక
యున్న దూషించుచుందురీ ♦ యుర్విజనులు
నిందలకుఁ బాలుగాకు మ ♦ నింద్యచరిత
కోరి వరియింపు మేఁదల్పు ♦ వీరవరుని. 32

తే. పెద్దవాఁడనా నామాటఁ ♦ బెడ చెవినిడి
యాగ్రహము గల్గఁ జేయకు ♦ మమ్మ వినుము.
హితులు నాకంటెనెవ్వరైన ♦ నీకుఁ గలరె
భద్రనిర్నిద్ర సుగుణస ♦ ముద్రయనిన. 33

తే. భద్రయదివిని మదిభగ ♦ వంతుఁ దలఁచి
ధర్మమార్గాను వర్తిని ♦ ధన్యచరిత
గాన నసమానధైర్యంబు ♦ పూనిపలికెఁ
బలుకులను శాంతి వినయమ్ము ♦ లొలుకుచుండ. 34

తే. అన్న నామది వలచిన ♦ యట్టివరుఁడు
నాదుజీవనయాత్రకు ♦ నవ్యమైన
దీపముగఁ దనసుగుణక ♦ లాపమొసఁగి
స్వర్గమున వెల్గుచున్నాఁడు ♦ భానుపగిది. 35

తే. కాననే బ్రహ్మచర్యంబు ♦ పూనివిమల
కార్యములచేత లోకోప ♦ కారములను
జలుపుచుండుదు భగవంతు ♦ స్వాంతమందు
నిలిపినిరతంబు నిదినాదు ♦ నిర్ణయంబు. 36

తే. అనినఁ జుఱచుఱఁజూచుచు ♦ నవనివిభుఁడు
కోపవేగమ్ముచే శాంతిఁ ♦ గోలుపోయి
మద్యపానంబు సేసిన ♦ మత్తువోలె
మాటతడఁబడ నిట్లని ♦ మాఱుపలికె. 37

తే. క్రొత్తయాచారములఁ బురి ♦ కొల్పియిట్లు
కులముఁ జెఱచుచునాకు వ్యా ♦ కులమొసంగు
పనులుసేయక యొకమంచి ♦ వరునిఁగాంచి
యిహపరమ్ముల గడియింపు ♦ మింకనైన. 38

తే. అనుచుఁ గటకటఁబడియేడు ♦ నన్నుఁజూచి
మది విషాదాగ్నిలోఁబడి ♦ మండుచుండఁ
గంటఁ దడిపెట్టియగ్రజు ♦ కాళ్లవ్రాలి
మెల్లఁగా లేచి యిట్లను ♦ మెలఁత మిన్న. 39

తే. గార్గి మొదలగువార లీ ♦ ఖండమందు
బ్రహ్మచర్యంబుచేఁ గీర్తిఁ ♦ బడయలేదె
క్రొత్తయే యిదిమనయార్య ♦ కులమునందుఁ
బాత చారిత్రలను గన్న ♦ భూమియందు. 40

తే. ఏక పత్నీవ్రతంబెట్టు ♦ లీ వొనర్తు
వట్టులేక పతివ్రతం ♦ బాచరింతు
ధర్మమందఱ కొక్కటై ♦ తనరుఁగాక
వేరువేరుగనుండునే ♦ విమలచరిత. 41

తే. అనుచుఁదురపిల్లు చెలియలి ♦ కనులు దుడిచి
చిత్త మొకయింత జాలిచే ♦ మెత్తవడిన
మెల్లఁగా నిట్టు లనియెను ♦ మేదినీశుఁ
డమ్మ కూర్చుండు మనుచుఁ బీ ♦ ఠమ్ముఁ జూపి. 42

తే. ఎవఁడు నీభర్త నీపెండ్లి ♦ యెపుడు జరగె
నందఱును జూడ నేఁ ♦ బెండ్లి ♦ యాడినట్లు
నీవు నాడితివే చెప్పు ♦ నిర్మలాత్మ
యన్న నన్నకు నిట్లనె ♦ నతివమిన్న. 43

తే. అంగనాథుని వలచితి ♦ నంత నతఁడు
గాంచె స్వర్గంబు యుద్ధరం ♦ గంబునందు
నతని వరియించినప్పుడే ♦ యంతరాత్మ
పెండ్లిచేసెను వేరొకఁ ♦ బెండ్లి యేల. 44

ఆ. సర్వసాక్షియెదుటఁ ♦ జలిపినపద మేలా
ధరణిజనుల యెదుటి ♦ తంతు మేలా
నీవె చెప్పుమన్న ♦ నిర్ణయ మొనరించి
హస్తకంకణమున ♦ కద్దమేల. 45

తే. అనుడు భూపతిచెల్లెలి ♦ నట్లె చూచి
యంగనాథుఁడు నినుఁ బెండ్లి ♦ యాడినాఁడె
యెచటఁ జూచినఁ బెండ్లికి ♦ నిరువురుండు
రొక్కరికె పెండ్లి జరగునే ♦ యొక్కఁడైన. 46

తే. అనిన భద్ర యెలుంగెత్తి ♦ యన్నకనియె
నతఁడు వరియించెనో లేదో ♦ యతని కెఱుక
నే వరించిన దెంతయు ♦ నిక్కువంబు
తెలియు మింక నాప్రతిజ్ఞను ♦ దీర్చి విడుతు. 47

మ. అనినన్ గోపము చేత మండిపడుచున్ ♦ హా దుష్ట నీకిచ్చుటన్
జనవే నిచ్చుట నింత చేటుగలిగెన్ ♦ సన్న్యాసమున్ దాల్తువే
నినుఁ జండాగ్నినిఁ గాల్చివైచి దెసలన్ ♦ నీభస్మమున్ జల్లెదన్
జను నా ముందట నిల్వఁబోకుము నిమే♦షంబున్ గులోన్మూలినీ. 48

చ. అనుచుఁ గఠోరభాషణము ♦ లాడెడు నన్నకు నేవగించి త
త్క్షణమున లోనికిం జని వి♦చారమునం బడి భద్ర యుండఁగా
దినకరుఁ డోర్వలేక తన ♦ తేజము మాసి విషణ్ణమూర్తి యై
చనియె ననంగఁదామునిఁగె ♦ సర్వము చీఁకటిలో మునుంగఁగాన్.

ఉ. అప్పుడు భద్ర యొంటరిగ ♦ నప్పరమేశుని గూర్చి యీశ్వరా!
దెప్పరమైన కష్టమున ♦ దేవ మునింగితి నీవె తెప్పవై
తప్పక నన్నుఁ గావవలెఁ ♦ దప్పిన నెవ్వరు గాచువారు నా
కెప్పుడు నీవె యూఁతవని ♦ యెంచితి నీశరణంబుఁ జొచ్చితిన్.

క. రారాజు నా సహోదరుఁ
డేరాజును జేరఁబోడు ♦ నీశ్వర నిన్నే
రారాజుగఁ దలఁచుచు నన్
ధారాళంబైన మదిని ♦ దయ నెవఁ డేలున్. 51

తే. అనుచు భగవంతుఁ బ్రార్థింప ♦ నాత్మలోన
మాళవేంద్రుండు భక్తుండు ♦ మహితయశుఁడు
శరణమియ్య సమర్థుండు ♦ శాంతమూర్తి
యతనిఁ జేరినఁ గడు భద్ర ♦ మనుచుఁ దోఁచె. 52

తే. అంతఁ దాఁ బెంచుచుండిన ♦ హర్షలతను
నిదరివోయెడుదానిని ♦ నిండుప్రేమ
మోము మోమునఁ జేరిచి ♦ ముద్దువెట్టి
చేత శిరమును దాఁకి యా♦శీర్వదించి. 53

తే. వదలిపోఁజాల కెంతయు ♦ వందురిల్లి
యెట్టకేలకు మనసును ♦ గట్టిచేసి
వెడలిపోయెను నడురేయి ♦ వెలఁదిమిన్న
మాళవపుదారిఁ బట్టి ప్రే♦మంబు నెట్టి. 54

ఉ. అక్కడ ధర్మపాలుఁడు స♦మంచితశీలుఁడు మాళ్వమేలువాఁ
డొక్కప్రభాతవేళఁ దన ♦ యుండును బత్నియు నాప్తమిత్రులున్
దక్కినవారలుం గలసి ♦ దైవము నెంతయు భక్తిఁ గొల్చుచో
నక్కడి కేగుదెంచెను స♦మాహితచిత్తముతోడ భద్రయున్. 55

తే. వచ్చి కూర్చుండి వీణను ♦ బాణిఁ దాల్చి
శ్రుతిని గూరిచి మంగళ ♦ శ్రుతి చెలంగ
రాగ మాలాపనము సేసి ♦ రమ్యఫణితి
నీశ్వరుని భక్తి వినుతించె ♦ నిట్లు భద్ర. 56

దండకము.

శ్రీమన్మహామంగళాకార భక్తానుసారా కృపాపూర యోగీంద్ర
చిత్తాబ్జసంచార సర్వార్థసారా సమస్తప్రభాధార బ్రహ్మాండని
ర్మాణ ధీరా సుధర్మప్రచారా ప్రపన్నార్తిహారా నినున్ గొల్చు
సర్వంబు నీ జూపు విశ్వంబు నీ చిత్రచాతుర్యమున్ దెల్పి నీ
వాడు బంతుల్వలెన్ బొల్చు లోకంబు లెల్లన్ మహాసూత్రధారుం
డవై పూని యాడించు నీబొమ్మలం బోలి మే మిట్లు క్రీడించుచు
న్నాము నిన్నిట్టివానిన్ దగన్ బట్టి చిత్తంబులోఁ గట్టిపెట్టంగ
భక్తిన్ బ్రసాదింపవే దేవదేవా మహాపాప దావాగ్ని సందగ్ధులై
నట్టి మమ్ముద్ధరింపన్ దయాసారమున్ వేగ వర్షింపవే హర్షముం
బెంపవే సార్వభౌమా మహానందధామా సదాభక్తహృద్వ్యోమ
సంపూర్ణసోమా నమస్తే నమస్తే నమస్తే నమః. 57

చ. అనుపమభక్తిఁ సంభరిత ♦ మైనసుధామయ సూక్తిమివ్విధిన్
వినిచిన భద్రినందజును ♦ వేయివిధంబుల మెచ్చుచుండ నా
జనపతి ధర్మపాలుఁడు ప్ర ♦ సన్నపుఁ జూపుల నామెఁ జూచి యో
జనని మదీయమందరము ♦ సర్వము పావనమయ్యె నీకృపన్. 58

ఉ. ఎందలి దానవమ్మ యిట ♦ నేమికతమ్మున వచ్చితమ్మ నా
ముందట సంశయంబుడిగి ♦ పూర్ణముగా నెఱిఁగింపవమ్మ నీ
విందు నుతించినట్టిపర ♦ మేశుఁడె నిన్గొనివచ్చెనమ్మ మా
యందఱ మానసంబులస ♦ మంచితభక్తిని నించితమ్మరో. 59

తే. అనినఁ దలవంచి చూపుల ♦ నవని వ్రాల్చి
మృదులగంభీరరవముల ♦ మెలఁత వలికె
మగధ నా జన్మభూమి నా ♦ మంబు భద్రి
ప్రభువతంసమ మద్భ్రాత ♦ రాజరాజు. 60

మ. అనినన్ దిగ్గునలేచి యిచ్చెరువుతో ♦ నాఱేఁడు దానిట్లనెన్
జననీ! యుత్తమపీఠముఁ గొనుము వా ♦ చాలోపముల్గల్గియుం
డిన మన్నింపుము నీదుసోదరుని కం ♦ టెన్ బ్రేమతోఁ జూచి ధ
న్యునిఁగా వింపుము సేవలందిడుము నే ♦ యోగ్యుండుగాఁ దోఁచినన్.

క. జననీ నీవిఖ్యాతిని
వినియుంటిని వీనులకును ♦ విందుగఁ గొంతన్
గనులున్నందులఫలముగఁ
గనుఁగొంటిని నిన్ను నేఁడు ♦ కారుణ్యనిధీ. 62

చ. అనుటయుఁ గన్నులం దొరఁగు ♦ నశ్రుల తెప్పల నప్పళించుచున్
దనవదనంబు నెత్తి నర ♦ నాథుఁ గనుంగొని భద్రి యిట్లనెన్
జననుతకీర్తి నాచరిత ♦ సాంతముగా విని యంతమీఁద నీ
మనమునఁ దోఁచినట్లుగన ♦ మంజసరీతినిఁ జేయఁగాఁదగున్. 63

క. అనుటయు మాళ్వమహీపతి
జననీ! మనసారవినెద ♦ జంకక చెపుమా
యనభద్రి మొదలు తుదిగాఁ
దనవృత్తాంతంబు నివ్వి ♦ ధంబునఁ దెలిపెన్. 64

తే. సుగుణమణి గణమూర్తియై ♦ నెగడువాని
నంగనాథుని వలచితి ♦ నంతనతఁడు
కదనతలమున స్వర్గంబుఁ ♦ గాంచెఁ గాన
మనసులో నన్యువరియించు ♦ మాట లేక. 65

తే. బ్రహ్మచర్యంబులోపలఁ ♦ బరఁగుచున్నఁ
బరునివరియింపు మనిచాల ♦ బాధపెట్టి
పరుషవాక్యమ్ములను బల్కె ♦ భ్రాత గానఁ
దరలివచ్చితినీ లీల ♦ ధర్మపాల. 66

చ. శరణముఁ గోరివచ్చితిని ♦ శస్త్రచికిత్సయు నౌషధక్రియల్
గఱచితిఁ గొంతగాన నుప ♦ కారమునివ్విధి దీనపాళికిన్
గరమనురక్తిఁ జేయుచును ♦ గాలము పుచ్చఁగనుండుదాన నీ
కరుణకుఁ బాత్రినా తెలుపు ♦ కాంచి మనంబున మేలుకీడులన్. 67

తే. అనుచు భద్ర యెఱిఁగింప ♦ నాలకించి
భావమునఁ దూఁచి సాధక ♦ బాధకముల
ధర్మపాలుఁడు నిజముగా ♦ ధర్మపాలుఁ
డగుట నామెకునిట్లని ♦ యభయమిచ్చె. 68

ఉ. ధర్మపథంబు నన్నడచు ♦ ధన్యవు మాళవమెల్ల ధన్యమౌ
నిర్మలవృత్తము న్సవిలి ♦ నెమ్మదినుండుము వైద్యశాస్త్రస
న్మర్మములెల్లఁ దెల్పుచును ♦ దారతనిచ్చట వైద్యులందు నీ
ధార్మికభావముం గొలిపి ♦ దైవమునిచ్చలు భక్తిఁ గొల్చుచున్. 69

చ. అని తనపత్నియాసరళ ♦ నంతఁగనుఁగొని యోసతీమణీ
యనుపమ గౌరవాస్పదమ ♦ హాగుణభూషణ యీమెగాననీ
వనుదినమున్ సపర్యలస ♦ మాహితరీతినిఁ దన్పుచుండుమా
ఘనసుకృత ప్రభావమునఁ ♦ గాకమహాత్ముల సేవకల్గునే. 70

తే. అనుచుశరణంబొసంగిన ♦ యాత్మనలరి
ధర్మనిష్ఠాగరిష్ఠత ♦ ధర్మపాలు
నొద్దఁగాలంబుపుచ్చుచు ♦ నుండెభద్ర
సరళ పరమాప్తురాలయి ♦ పరఁగుచుండ. 71

మాలిని.

శ్రితజనపరిపాలా ♦ చిన్నమాంబానుకూలా
చతురవచనలోలా ♦ సాధుసమ్మాన్యశీలా
వితరణ శిబిలీలా ♦ వీతదుర్వైరి మూలా
అతులసుగుణజాలా ♦ ఆత్త తేజో విశాలా. 72

గద్య.

ఇది శ్రీపరమేశ్వర కరుణాఫలిత లలితకవితాకలిత శ్రీరామలక్ష్మాంబా బుచ్చివేంకయామాత్యతనూజాత సకలసజ్జన విధేయ ఆదిపూడి సోమనాథ నామధేయ ప్రణీతంబయిన శ్రీ విజయేంద్ర విజయంబను సుప్రబంధంబు నందుఁ బ్రథమాశ్వాసము.

శ్రీ

విజయేంద్రవిజయము.

ద్వితీయాశ్వాసము.

క. శ్రీకరగుణరత్నాకర
నాకగురుప్రోక్తసార ♦ నయసంచారా
ప్రాకటధర్మ విహారా
శోకనివారణవిచార ♦ సూర్యనృపవరా. 1

క. ఆలింపుము మగధధరా
పాలుండటు భద్ర ధర్మ ♦ పాలునిపాలన్
గాలముపుచ్చుట వినితాఁ
దాలిమివిడనాడి మదినిఁ ♦ దల్లడపడుచున్. 2

సీ. ఏలనారెలనాఁగ ♦ యీహర్షలతవీడి
వంతలోననునుంచి ♦ వైచిచనిరొ
ఏలనాసోదరి ♦ యెలమితోవలచిన
యంగనాథుఁడు యుద్ధ ♦ మందుమడిసె
ఏలకళింగేశుఁ ♦ డేతెంచి భద్రను
దనకుఁగాంతగనియ్య ♦ మనుమవేఁడె
ఏలనేఁజెప్పిన ♦ హితములౌపలుకులు
చెలియలిచెవులకు ♦ ములుకులయ్యె

నేలతోఁబుట్టు తాలిమిఁ ♦ దూలిధర్మ
పాలుపాలను జేరి నా ♦ పరువుఁజెఱిచె
నేలఁద్రోసితివిటు దుఃఖ ♦ జాలమందు
నీవిలాసమ్ములీశ్వరా! ♦ నీకెఱుక. 3

తే. అనుచుఁజింతిల్లి పలుమాఱు ♦ నత్తకోఱకు
నాఁపుకొనలేక యేడుచు ♦ హర్షలతను
జేరియోదార్చితనవిధి ♦ దూఱిదూఱి
మాళవుని సాహసంబును ♦ మదిఁదలంచి. 4

తే. ఔర! నన్నొక్కమాటయు ♦ నడుగకుండఁ
జక్రవర్తికి నాకెంత ♦ జంకకుండ
గర్వరోగంబుచేఁ గన్ను ♦ గానకుండ
భద్రుఁ డాఁ జేరనిచ్చెను ♦ బంపకుండ. 5

తే. అనుచుఁగోప భరమ్మును ♦ నాఁపలేక
ధర్మపాలుని సుగుణాళిఁ ♦ దలఁపలేక
మనములోపలఁ గరుణయున్ ♦ మాటలేక
లేఖమాళవపతికి నీ ♦ లీలవ్రాసె. 6

ఉ. మైత్రికి భంగమౌనటులు ♦ మమ్మునెదిర్చినయట్టి సోదరిన్
బాత్రగ నెంచి యిట్లుభయ ♦ భారము వ్రానుట భావ్యమౌనె మా
మిత్రునివెంటఁ దక్షణమ ♦ మీరిపుడైనను భద్రునంపి మా
మైత్రికిఁ బాత్రులై మనుఁడు ♦ మానినఁ దక్షలమేమి సెప్పనా. 7

క. అను నీలేఖను గొనిచనఁ
బనిచెను రణధీరు నటకు ♦ భవ్యవిచారున్
వినయాది సుగుణహారున్
జనవినుతోదారుఁ బరమ ♦ శాంతివిహారున్. 8

శా. ఆలేఖం గొని యాతఁడేగి కనియెన్ ♦ హర్మ్యాళి సర్వేశునిన్
లీలన్ నూతనగీతజాతముల నో ♦ లిన్ గోమలుల్పాడనే
వేళన్ వీనుల విందుగా విని జనుల్ ♦ విద్యావినోదమ్ములన్
గేళిన్ సల్పెడు మాళవేంద్రు నగరిన్ ♦ గీర్వాణనాట్యస్థలిన్. 9

క. అతులమహోద్యానము గతి
నతిముద మొదవించునట్టి ♦ యప్పురవరమున్
మితపరివారముఁ దోఁగొని
ధృతియుతుఁడై చొచ్చె జనులు ♦ దేరి కనుఁగొనన్. 10

క. అటు నిటు వీక్షించుచు న
క్కటికముతో బీదలకును ♦ గడు దీనులకున్
దటుకున రూకలఁ జల్లుచుఁ
జటులగతిన్ బోయి పోయి ♦ సంరంభముతోన్. 11

తే. తమ్మిమధ్యమ్మునను గ్రాలు ♦ దిమ్మెవోలెఁ
బురము నడుమను సొగసుగాఁ ♦ బొల్చు నగరు
లోనికిని జని భూపాలు ♦ నానతిఁ గొని
యోలగముఁ జొచ్చి రణధీరుఁ ♦ డుచితరీతి. 12

తే. చేతులను మోడ్చి జనపాలు ♦ సేమ మరసి
కమ్మఁ జదువంగనిచ్చి య ♦ క్కడను దనకుఁ
గూర్చియున్నట్టి పీఠానఁ ♦ గూరుచుండి
యేమిసెలవని యడుగను ♦ ర్వీశుఁ డనియె. 13

తే. ధర్మమార్గంబు దప్పని ♦ ధన్యచరిత
ప్రబలుఁడైనట్టి యన్నకు ♦ భయముఁజెంది
శరణువేఁడిననీకుంట ♦ క్షత్రియునకు
న్యాయమే తెల్పు రణధీర ♦ నయవిహార. 14

ఆ. ధర్మపథమునందుఁ ♦ దనరుచుండెడివారు
దైవమునకుఁగూడఁ ♦ దలఁకఁబోరు
ధర్మపథముఁదప్పి ♦ తరలుచుండెడివారు
భీమమైనభయము ♦ చెందుచుంద్రు. 15

చ. అనరణ ధీరుఁడిట్లనియె ♦ నార్యపథైక విహారులీరలున్
వినమితవైరి వీరుఁడగు ♦ వీరవరేణ్యుఁడు సార్వభౌముఁడున్
మనమున నీసులన్నిటిని ♦ మానిపరస్పర మైత్రివర్తిలన్
జనులకుమాకు నందఱకు ♦ సౌఖ్యముగా కిదియేటివైరముల్. 16

చ. దివిభువి దిద్దిరందిరుగు ♦ తీరునధాటిని వైరికోటులన్
గవిసిమహోట్ట హాసమునఁ ♦ గాలకృశాను కరాళమూర్తియై
బవరమునందు నోరిచిన ♦ భవ్యపరాక్రమ శాలిముందటన్
దవిలియెవండునిల్చును వృ ♦ థాకడుసాహసమేల భూధవా. 17

ఉ. భద్రకు భ్రాంతభానమును ♦ బట్టి మెలంగఁగ బుద్ధిసెప్పిసౌ
భద్రపరాక్రముండు నృప ♦ భద్రుఁడు మెచ్చెడునట్లువెంటనే
భద్రునుబంపి మీకుఁగల ♦ భవ్యతరంబగుభక్తిఁ జూపినన్
భద్రముగాక నీతిఁగఱ ♦ పంగసమర్థులమే ధరాధిపా. 18

తే. అనిన రణధీరుఁగూర్చియి ♦ ట్లనియెనృపుఁడు
న్యాయయుతమైన శౌర్యంబు ♦ నరపతులకు
భూరితరమైన శాశ్వత ♦ భూషణంబు
ఘోరకలుషంబు కేవల ♦ పౌరుషంబు. 19

చ. సుగుణసముద్రయై వెలయు ♦ శుద్ధచరిత్రకు బుద్ధినేర్పనే
తగనిపథంబునన్నడచు ♦ దర్పనిమగ్నుని భక్తిఁగొల్వనే
యగునగునిట్లు పల్కుటిది ♦ యర్హమెతుచ్ఛపు సార్వభౌములా
జగములనెల్లనేలెడు ప్ర ♦ చండప్రశాసనుకంటెఁ బూజ్యులే. 20

ఉ. సూర్యుఁడు చూర్ణమైపడినఁ ♦ జుక్కలు జల్లుననేలరాలినన్
ధైర్యమువీడి భద్రనుయ ♦ థార్థమువీడను సార్వభౌముఁడున్
శౌర్యముమాని చెల్లెలినిఁ ♦ కన్గరుణాయత దృష్టిఁజూతునం
చార్యులముందటన్ బలుక ♦ హర్షముమీఱఁగనప్పుడంపెదన్. 21

ఉ. ఎన్నఁగరానిలోకముల ♦ నెవ్వఁడు దాల్చివెలుంగుచుండునో
యన్ని చరాచరంబులకు ♦ నాదరువై యెవఁడర్థిఁబ్రోచునో
సన్నుతశౌర్య మెవ్వఁడిల ♦ సజ్జనచిత్తములందుఁగూర్చునో
నన్నతఁడెంతయున్ గరుణ ♦ న్యాయపథంబుననుంచి కాచుతన్.

క. భద్రకునిచ్చట నెట్టియు
పద్రవమును లేదుభక్తి ♦ భావముతోడన్
భద్రముగాఁ గాపాడెద
భద్రయశా ! తెలుపుముసార్వ ♦ భౌమునియెదుటన్. 23

తే. అనిన రణధీరుఁడాతని ♦ యమలమతికి
నెంతయును మనములోపల ♦ నంతసించి
పరమగాంభీర్య హృదయుఁడై ♦ పరఁగుకతన
భావమునుగప్పిపుచ్చుచుఁ ♦ బలికెనిట్లు. 24

తే. మీదుసేమంబు నేకోరి ♦ మితముమీఱి
చెప్పవలసినదంతయుఁ ♦ జెప్పినాఁడ
ముందుజరగెడుదానికి ♦ మందులేదు
పోయివచ్చెద సెలవిమ్ము ♦ భూమిపాల. 25

చ. అనిరణధీరుఁడావిభుని ♦ యానతిఁగైకొని బల్ హుటాహుటిన్
జనిమగధావనీంద్రుఁ గని ♦ సామముదానము భేదమేమియున్
జనవనిధర్మపాలుని ని ♦ చారమునంతను దెల్లమౌనటుల్
వినిచినసార్వభౌముఁడువి ♦ వేకమువీడి మహోగ్రహోగ్రుఁడై. 26

చ. ననునిర్వక్రపరాక్రమక్రమచణు ♦ ప్రాజన్యకోటీర నూ
తనరత్నాంశు విరాజమానపదప ♦ ద్మద్వంద్వుఁ దా రేఁపెగా
కనదుగ్రాసిని నీచుకంఠతలమున్ ♦ ఖండించి మచ్ఛౌర్యసం
జనితానందమునందుఁ దేలినఁగదా ♦ జన్మంబుసాఫల్యమౌ. 27

తే. అనుచు నౌడునుగఱచి బా ♦ హాస్ఫాళించి
మీసమును ద్రిప్పి కత్తిని ♦ దూసిపట్టి
మిత్రుఁ డైనట్టి రణధీరు ♦ మీఁద దృష్టిఁ
బఱపి యిట్లానతి యొసంగెఁ ♦ బ్రభువరుండు. 28

చ. కలనికి సేనలంగొలుపు ♦ కర్ణకఠోర ఘనానకార్భటిన్
విలయము మాళవంబుగను ♦ వీఁకను వీరుల నెచ్చరించు భూ
వలయము కంపమొందుగతి ♦ వారణవాజిరథాళి ఘాటితోఁ
గలసి చమూపతుల్ నడవఁ ♦ గానియమింపుము పొమ్ము చెచ్చెరన్

క. అని రణసన్నాహమ్ముల
రణధీరుని ననిచి తాను ♦ రాత్రిందివముల్
దనకా మాళవపాలుం
డొనరించిన హాని నెంచి ♦ యుడుకుచు నుండెన్. 30

ఉ. ఆకర్ణాడధర్మపాలుఁ డిఁక ♦ నాహవమెవ్విధిఁ దప్పదంచుఁ బెం
పెక్కైన వీరులం గలసి ♦ యేత్తెఱఁ జూపఁగ వేచియుండి తా
నాకర్ణ ప్రభాతమందు సమ ♦ యోచితకార్యముఁ దీర్చ చేరె బల్
చక్రిని చిత్రసంపదల ♦ సంగతిఁ జెల్వగు రాణివాసమున్. 31

క. అంతన్ సరళారాజ్ఞియు
నెంతయు సంతసముతోడ ♦ నెదురేగి ధరా
కాంతునిఁ గొనివచ్చితమిన్
దంతపుపని పీఠమందుఁ ♦ దగ మన్నించెన్. 32

తే. ఇట్లు సత్కారమొనరించి ♦ యొలమినించి
చెంతఁ గూర్చుండి వీవనఁ ♦ జేతఁబట్టి
మెల్లఁగా వీచుచుండెడి ♦ మెలఁతఁ జూచి
పలికె వల్లభుఁ డీలీల ♦ భవ్యసరణి. 33

క. కాంతాయుద్ధముగల్గుట
యెంతయు సత్యంబు విను జ ♦ యేందిర యెవనిన్
గాంతునిగా వరియించునొ
యింతీ! తెలుపంగఁదరమె ♦ యెవ్వరికేనిన్. 34

తే. న్యాయమన్యాయమునకుఁ దా ♦ నణఁగినట్టి
కనఁబడినఁ జిట్టచివరకుఁ ♦ గాంచు జయముఁ
గాన నపజయమొందినఁ ♦ గలఁగరెపుడు
ధర్మమార్గానువర్తులౌ ♦ ధరణిధవులు. 35

తే. ధర్మపథమునవర్తింపఁ ♦ దలఁచువారు
దైన్యమును మాని ధైర్యమ్ము ♦ దాల్పవలయుఁ
బరమపురుషార్థమును జూపి ♦ ప్రబలవలయు
నీశ్వరునిమీఁద భారంబు ♦ నిడఁగవలయు. 36

తే. కొంచెమైనను నాసేన ♦ యించుకైన
భయము నొందక సమరసం ♦ భ్రమముతోడ
నడరుచున్నది రిపుబల ♦ మడలునట్లు
పూతమౌ న్యాయపక్షంబుఁ ♦ బూనుకతన. 37

తే. సమరలంపటులై క్రాలు ♦ శౌర్యనిధులు
దండనాథులు గొల్వఁగాఁ ♦ దనరుచుండు
ప్రబలచతురంగసేనావి ♦ భాసితుండు
సార్వభౌముండు చండప్ర ♦ శాసనుండు. 38

చ. బవరమునందు నోటువడు ♦ పాటొకవేళ ఘటిల్లెనేని నీ
ధవుఁ డొనరించినట్టి శప ♦ థంబును దీర్పఁగడంగు మానినీ
వివిధజగంబులన్నృపను ♦ వేడుక నేలెడువాఁడు తోడగున్
ప్రవిమలకీర్తిసంపదకుఁ ♦ బట్టముగట్టును నిన్నుఁ బావనీ. 39

క. అనినన్ భయసంభ్రమములు
పెనఁగొనఁ జిత్తమున సరళ ♦ పేర్చినభక్తిన్
జనపతి వదనాంబుజమును
గనుఁగొని యిట్లనియెఁ దన్నుఁ ♦ గాంతుఁడు మెచ్చన్. 40

చ. వికలుఁడు సార్వభౌముఁడు వి ♦ వేకమునొంది మెలంగునట్లుగా
నకలుష మైన భద్రకు స ♦ మంచితశాంతి పొసంగునట్లుగా
సుకముగ మీరునుం బ్రజలు ♦ శోభిల నేఁగని పొంగునట్లుగ
ప్రకటజయంబు మీకుఁ గరు ♦ ణానిధి వేగ ననుగ్రహించుతన్. 41

తే. అనుచు దీవెనపల్కుల ♦ నమలభక్తి
సరళ పలుకుచునుండెడు ♦ సమయమందె
దూరమున నుఱిమినట్టులు ♦ తుములమొకటి
ధర్మపాలుని కర్ణరం ♦ ధ్రములు సోఁకె. 42

తే. అప్పుడే చారులరుదెంచి ♦ యావలనిలిచి
చటులతరధాటితోవచ్చు ♦ సార్వభౌము
ప్రథమసైన్యమ్ము లనతి దూ ♦ రమ్మునందు
వచ్చి విడియంగఁ జొచ్చెను ♦ విచ్చలవిడి. 43

తే. అనుచు వినిపింప సతిని స ♦ క్కనను జేర్చి
ముద్దుఁగొని సాదరమ్మున ♦ మోముఁజూచి
భద్ర భద్రము మనకుల ♦ భద్రుఁ డగుచు
వెలయు విజయేంద్రు నరయుము ♦ వేయికనుల. 44

క. అని రణసన్నాహుం డై
తనసతి యిడినట్టి సేసఁ ♦ దాల్చి శిరమునన్
మనమున నీశ్వరుఁ దలఁచుచుఁ
జని యంతిపురమ్ము దాఁటి ♦ జననాథుఁ డటన్. 45

క. భూషణభూషిత యగుచున్
హేషారవ మెసఁగ ఖురము ♦ నిలఁగొట్టుచు సం
తోషమునఁ జెలఁగు హయము ని
మేషంబున నెక్కి పొలిచె ♦ మించిదినేంద్రున్. 46

చ. ఇటులు హయాధిరూఢుఁడయి ♦ యెన్నిక కెక్కినయచ్చమూపతుల్
పటుతరభక్తిఁ గొల్వఁ బరి ♦ పంథిబలక్షయసూచకంబుగాఁ
బటహపటుడుక్కకాహళర ♦ వమ్ములు భద్రములై చెలంగఁగాఁ
జటులతరోగ్రధాటి జనె ♦ సంగరకేళికి సార్వభౌముపైన్. 47

ఉ. అక్కడ సార్వభౌముఁడును ♦ హాహవదోహుఁ డెంతయుం దమిన్
జక్కని రాతురాయిగల ♦ చానకిరీటము దాల్చి మేనిపై
నుక్కునఁ జేసినట్టి కవ ♦ చోత్తము మొక్కటి గూర్చి దుస్తులన్
దక్కినభూషలన్ దొడిగి ♦ దర్పముమీఱ గజాధిరూఢుఁ డై. 48

సీ. నిస్సాణధణధణ ♦ నినదంబులను మీఱె
పటహభాంకారముల్ ♦ పస్వమండ
గజబృంహితమ్ములఁ ♦ గడలకుఁ దట్టిను
హేషారవమ్ములు ♦ హెచ్చి చెలఁగ
భటసింహనాదముల్ ♦ పాటింపకను వంద
జయనిస్సనంబులు ♦ చదలుముట్ట
దండనాథులమించి ♦ దళములు పొంగుచుఁ
బ్రవిమలతరమైన ♦ భక్తిఁగొల్వ

నాఁడు ధర్మరాజుసేనపై ♦ నడచినట్టి
రాజరాజచమూధాటి ♦ అవ్వసేయు
రాజసమ్మున వెడలెనీ ♦ రాజరాజు
ధర్మపాలునిమీఁది ♦ కుద్దండవృత్తి. 49

క. ఇరువుర ప్రథమబలమ్ములు
సరిసరిగాఁ బోరఁదొడఁగె ♦ సమ్రాట్టువెసన్
బురికొల్పెఁ గ్రొత్తఫౌజుల
దురము భరంబగుచువచ్చె ♦ దోహాళమెచ్చెన్. 50

క. నూతనసేనలమాళవ
భూతలనాథుండు పంచి ♦ పోరుభరించెన్
ఖ్యాతికి నిదసరికాదని
చాతుర్యముమీఱ రాజ ♦ శార్దూలుండున్. 51

చ. ప్రబల చమూపరంపరల ♦ భండనభూమికిఁ గొల్పి వానికిన్
సుబలుని దండనాథుని వి ♦ శుద్ధపరాక్రముఁ జేసెనేతగాన్
సబలుఁడు వాఁడు మాళవపు ♦ సైన్యముపైఁబడి నుగ్గునూచగా
దబదబఁగూల్చెఁ జొచ్చినను ♦ దంబున నార్చిరి పేర్చిమాగధుల్. 52

చ. అదిగని ధర్మపాలుఁడును ♦ హాగ్రహమున్ వహియించియుగ్రుఁడై
పవనగువాలుదాల్చి పరి ♦ పంథిబలంబులఁ గూల్చియాఖలున్
గదిసి కరాళ ఖడ్గమునఁ ♦ గంఠము వేతెగఁ ద్రుంచిమించినన్
మెదలకజాఱిపాఱు క్రియ ♦ మెల్లఁగఁ గ్రుంకెను భానుఁడత్తఱిన్

ఉ. రెండవనాఁడు శంబరుఁడు ♦ ఓఁడులఓని యనుజ్ఞఁబూని తా
దండధరుండు వోలెరిపు ♦ తండములన్దెగటార్చి మాళవా
ఖండలుఁడార్చి వానిఁగడి ♦ కండలుగాఁదఱిగెన్ మహోగ్రతన్
జండకరుండు మింటఁదన ♦ శౌర్యముఁజూచుచు మధ్యనిల్వఁగాన్.

ఉ. మూఁడవనాఁటి సంగరము ♦ మోదముమీఱఁగ వేయికన్నులన్
జూడఁగవచ్చెనో యనఁగ ♦ సూర్యుఁడుపొల్చెను దూర్పుకొండపైఁ
గూడెను రెండుదండులును ♦ ఘోరముగాననిసేయ సేనకున్
నాఁడునృపాలపాలుఁడు ధ ♦ నంజయనామునిఁ బెట్టెఁగాపుగాన్.

చ. అతఁడు ప్రతాపవేగమున ♦ నరక్షితంబునుమించి మండుచున్
శితతర ఖడ్గధారరిపు ♦ శీర్షములన్ దవిఁజిమ్మెఁ జెండులన్
జతురత నాడునట్లు తన ♦ శౌర్యముఁజూచిన వారలందఱున్
వెతకిననిట్టి వీరుఁడుభు ♦ విన్ మఱియొక్కఁడు గల్గునే యనన్. 56

ఉ. అంతట శూరులందఱును ♦ హాయని మెచ్చఁగ మించుమించి న
ట్లెంతయు బాణవేగమున ♦ నేడ్తెఱఁ జూపుచు మాళవావనీ
కాంతుఁడు వచ్చి చొచ్చె రిపు ♦ కాండము బెగ్గిల సంగరస్థలిన్
వింతగఁ గ్రిడిపట్టి కురు ♦ వీరుల వ్యూహముఁ జొచ్చినట్లుగాన్. 57

ఉ. చొచ్చిన వెంటఁజొచ్చి రణ ♦ శూరులు దన్నుపదండనాయకుల్
చెచ్చెర శత్రుసేనలను ♦ జిత్రవిచిత్రముగా వధించి కా
ర్చిచ్చునుబోలి యంటినఁ ♦ బ్రసిద్ధపరాక్రముఁ డద్ధనంజయుం
డెచ్చిన కినుకతో నడరి ♦ యేపునుజూపఁదొడంగె వారిపైన్. 58

ఉ. అప్పుడు మాళవాధిపుఁ డ ♦ హఃపతితేజుఁడు తచ్చమూపతిన్
దెప్పరమైనవేగమునఁ ♦ దెంపునఁదాఁకి కృపాణధారకున్
జప్పున వానిశీర్షమును ♦ శౌర్యముతోఁ బలిపెట్టి వైరులన్
గుప్పలుఁదిప్పలై పడఁగఁ ♦ గూల్చి యదల్చెను శత్రుశేషమున్. 59

తే. అంత నాయస్తగిరి యను ♦ నగముమీఁద
సౌమ్యభావమ్ముపూని యీ ♦ జగతికెల్ల
శాంతిపాఠమ్ము సంగెడు ♦ సాధువోలె
భాసిలుచునుండె నాలోక ♦ బాంధవుండు. 60

తే. అప్పుడాలమ్ముఁ జాలించి ♦ యమలయశుఁడు
ధర్మపాలుఁడు దళముల ♦ దయిదలిర్ప
నరసి యుత్సాహమును గొల్పి ♦ యంతవచ్చి
స్నాన మొనరించి ధౌతవ ♦ స్త్రములఁ దాల్చి. 61

తే. స్వచ్ఛమైనట్టి భక్తితో ♦ స్వప్రకాశుఁ
గొలిచి భోజన మొనరించి ♦ కొల్వుదీర్చి
మేటిమగలను మన్నించి ♦ నాఁటిరాత్రి
నిర్మలంబైన మనముతో ♦ నిద్రవోయె. 62

క. ఆరేయి సార్వభౌముఁడు
పేరెన్నిక గన్నయట్టి ♦ వీరులనెల్లన్
గూరిమితో రప్పించి వి
చారము శౌర్యమ్ముఁ గొల్పు ♦ సరణిం బలికెన్. 63

సీ. సమరభీష్ముండని ♦ చాలసేననమ్మిన
ప్రబలుండు సుబలుండు ♦ పడుటఁ జూచి
శౌర్యసమగ్రుండు ♦ సంగరద్రోణుండు
శంబరుం డనిలోన ♦ సమయఁ జూచి
యరిదర్పభంజనుం ♦ డగు ధనంజయుఁడును
దురమున నసువులు ♦ దొఱఁగఁ జూచి
వేనవేల్ వీరులు ♦ వీఁకతోఁ బోరాడి
రణరంగమందున ♦ రాలఁ జూచి
యోర్చియుంటెడు నాకు నీ ♦ యుర్వలోన
సార్వభౌమాంక మేల మీ ♦ సఖ్యమేల
యొక్కఁడే పోరి రిపుతలఁ ♦ జెక్కువాఁడఁ
దక్కినన్ వీరకలాపంబు ♦ నెక్కువాఁడ. 64

చ. అనిన నృపేంద్రచంద్రునకు ♦ నా రణధీరుఁడు గేలుమోడ్చి యో
జననుతకీర్తి నీవు గను ♦ సన్నయొనర్చినఁ జాలు జేపు నీ
కనులకుఁ బండువౌనటులు ♦ గట్టిగ వేచెఱపట్టి యారిపున్
గొని యిటు వచ్చువాఁడ నిది ♦ గో శపథంబని యార్చి పేర్చినన్

క. మణిమయమౌ హారం బా
రణధూర్వహు కంఠమందు ♦ రారాజిడి యో
రణధీరా! కొను జయమన
ధణధణ నిస్సాణరవము ♦ తద్దయు మ్రోసెన్. 66

తే. ఇట్లు రణధీరు మన్నించి ♦ యెలమి నించి
దండనాథులఁ జూచి యీ ♦ ధైర్యనిధికిఁ
దోడుపడుఁడని శాసించి ♦ వీడి కొలువు
నెమ్మదిగ సార్వభౌముఁడు ♦ నిద్రవోయె. 67

క. తనభోజుల నారేయి నె
తనుఁ బతిమెచ్చంగ నడపి ♦ దాయలచుట్టున్
వననిధి చుట్టిన తెఱఁగున
నునిచెను రణధీరుఁ డెంత ♦ యును జిత్రముగాన్. 68

క. నమ్మము మాళవపాలా
యెమ్మెయి సత్కీర్తి నిన్నె ♦ యెంచివరించెన్
ముమ్మాటికి నిజమిది గై
కొమ్మా యని కోళ్ళు కొక్కొ ♦ కోయని కూసెన్. 69

క. కని రణధీరుని తంత్రము
మునుముందుగఁ దెలుప మాళ్వ ♦ భూపాలునకున్
దినపతి యంపిన సూచన
యన వేగుఁజుక్క పొడిచె ♦ నమరేంద్రుదిశన్. 70

తే. ఉదయరాగంబుతో లేచి ♦ హృదయమందు
ధర్మపాలుఁడు పరమేశుఁ ♦ దలఁచు సరికి
చారులరుదెంచి మనచుట్టు ♦ శత్రుసేన
ముట్టెనని తెల్ప నాజగ ♦ జెట్టి యపుడు. 71

తే. ప్రాణములు దాల్చి జీవచ్ఛ ♦ వంబు లట్లు
బ్రదుకుకంటెను ఘోరసం ♦ గ్రామమందు
శత్రులను జీల్చి చెండాడి ♦ స్వర్గమందు
నెమ్మదిగనుంట సర్వోత్త ♦ మమ్ము గాదె. 72

తే. అనుచు వీరులఁ బురికొల్పి ♦ హయము నెక్కి
చండతరఖడ్గమును బూని ♦ సమరభూమి
ధంధణార్భటితోఁ జేరె ♦ ధైర్యజలధి
శత్రుసేనాసముద్రంబు ♦ సరకుగొనక. 73

తే. సర్వసేనాధిపత్యంబు ♦ సరగఁ దాల్చి
చటులతరఘోటకము నెక్కి ♦ సంభ్రమమున
మించి రణధీరుఁ డెలుఁగెత్తి ♦ మిత్రులార
తడవ చేలిఁక నరులపై ♦ నడరుఁ డనిరె. 74

క. భేరీఝాంకారమ్ములు
దారుణఘీంకారములును ♦ దర్పితభటహుం
కారములు సెలఁగ నిరుదెస
వారలు దలపడిరి బాల ♦ భానుఁడు చూడన్. 75

తే. సంద్రమును మించి పొంగెడు ♦ సార్వభౌము
బలములకు ముందు మాళవ ♦ పాలు దళము
చిన్నదీవినిఁ బోలియుఁ ♦ జెలఁగి చెలఁగి
చిత్రతరముగ యుద్ధంబు ♦ చేసి విడిసె. 76

ఉ. అత్తఱి ధర్మపాలుఁడు మ ♦ హారణకాలుఁడు కేలిఁ బోలి తా
నెత్తినకత్తి యెత్తినటు ♦ లెక్కఁడఁ జూచినఁ దానె యానటుల్
చిత్తము వచ్చినట్టులు వి ♦ చిత్రగతిన్ విహరించి పోరిలో
నెత్తురుటేరులంబఱపి ♦ నిల్చెను డస్సి హయంబె యాఁతగాన్

తే. నిలిచి యాలీల నలుదెస ♦ నలమికొనుచు
వచ్చు రిపులను జూచి వి ♦ వ్వచ్చుపగిది
నడరఁ జూచియు దేహమ్ము ♦ బడలియుంట
వశముగాకున్న శిరమును ♦ వాల్చియుండె. 78

ఉ. అంతకుమున్న యుద్ధమున ♦ నారణధీరు పరాక్రమాగ్నిచే
సాంతముగా నశించిన స్వ ♦ సైన్యగతిన్ దలపోసి పోసి సు
స్వాంతమునందు నాపరమ ♦ శాంతుని ధ్యానమొనర్చి కొంతవి
శ్రాంతినిఁ గాంచ నుండఁగ వె ♦ సన్ జెఱపట్టెను శత్రువాతనిన్.

ఉ. అప్పుడు మాళవాధిపతి ♦ హర్షముతోఁ బరమేశుఁ గూర్చియో
యొప్పులకుప్ప యాదశకు ♦ యోగ్యునిగా నను నెంచినాఁడవే
చెప్పఁగరాని చిత్రములఁ ♦ జేసెడివాఁడవు దీనిలోపలం
దప్పక నీకృపామృతము ♦ దాఁదక మానవు గాద యామయా. 80

తే. అనుచు శాంతముతో నున్న ♦ యన్న రేంద్రు
గౌరవముతోడ నారణ ♦ ధీరుఁ డపుడు
సార్వభౌమునికడఁ జేర్చి ♦ సంభ్రమమున
సెంతయును భక్తి నృపపతి ♦ చెంత నిలిచె. 81

క. మందారుండా నృపతికి
సుందరపీఠంబొసంగి ♦ శుభవీక్షణలన్
బొందుగ రణధీరునిపై
మందారసుమంబులట్లు ♦ మఱిమఱిఁ గురిసెన్. 82

ఆ. అంతధర్మపాలు ♦ సాదరమునఁ జూచి
మీపరాక్రమంబు ♦ మెచ్చవచ్చె
మించి వెలయునట్టి ♦ మీరాజధానిని
జూచువేడ్కఁ గలదు ♦ శుభచరిత్ర. 83

తే. అనుచు రణధీరుఁ గాంచిన ♦ నాతఁ డపుడె
యధిప! యంతయు సంసిద్ధ ♦ మనుచుఁ దెలుపఁ
బ్రబలమైనట్టి చతురంగ ♦ బలముతోడ
వెడలె మానవనాథుని ♦ వీడుపట్టి. 84

ఉ. అక్కడ మాళవేంద్రపుర ♦ మందలి యంతిపురంబులోపలన్
జక్కని మేడపై సరళ ♦ చల్లనిగాలిని గూరుచుండి తా
నక్కరుణా సుధాబ్ధియగు ♦ నప్పరమేశునిఁ గొల్చుచుండఁగా
నక్కడికేగుదెంచెను స ♦ మాదరచిత్తముతోడ భద్రియున్. 85

తే. అంత విజయేంద్రుఁ డేతెంచి ♦ యమలభక్తి
తల్లికిని భద్రికను మ్రొక్కి ♦ శండ్రిఁ దలఁచి
వీనులకు విందు గొలిపెడు ♦ విజయవార్త
లిందుఁ గలవేని దెలుపుము ♦ విందుజనని. 86

తే. అనినఁ దనయుని వాత్సల్య ♦ మొనరఁ జూచి
పూజ్యుఁడగు నీదు జనకుండు ♦ మొన్ననిన్న
మనకుఁ బంపినవార్తల ♦ వినిచితిఁ గద
నేఁటివార్తల దేలకో ♦ నిలిచెరాక. 87

తే. సంజగావచ్చె మనములు ♦ సంచలించె
నెట్లుగానున్నదో కదా ♦ యీశ్వరేచ్ఛ
విజయమగుఁ గాక నాప్రాణ ♦ విభున కెపుడు
సుగుణమణిగణ ఖనియగు ♦ శుభన కెపుడు. 88

తే. అని సరళ తత్క్షితిలభద్రి ♦ యామెఁ జూచి
రాణినేనెంత దౌర్భాగ్య ♦ రాలనమ్మ
యిందఱినిఁ గష్టములముంచి ♦ యివ్విధమున
బ్రదికియున్నాను జీవచ్ఛ ♦ వంబువోలె. 89

తే. అనుచునుండఁగఁ బురమెల్ల ♦ నాక్షణంబ
కొల్లవోయిన యట్టులు ♦ గొల్లుమనియె
భటుఁడొకఁడు వేగఁబఱతెంచి ప్రభువుగారు
చెఱనుబడిరని చెప్పిని ♦ శ్చేష్టుఁడయ్యె. 90

తే. పిడుగుఁ బోలిన యీవార్త ♦ వినెనో లేదో
పుడమిపైఁబడి సరళ దా ♦ మూర్ఛవోయె
నేడ్పుచే భద్రికుత్తుక ♦ యెండిపోయెఁ
బురము దుఃఖాబ్ధిలోఁబడి ♦ మునిఁగిపోయె. 91

ఉ. ఆవిజయేంద్రుఁ డప్పుడు మ ♦ హాగ్రహ వేగముచేత రోఁజుచున్
దావకృశానుఁడై యడరి ♦ తాలిచిఖడ్గముఁ జేరి యాభటున్
భూవరచంద్రు నాజనకుఁ ♦ బోరునఁబట్టిన నీచుఁ దెల్పరా
కావర మింక వానితల ♦ గ్రక్కున వ్రక్కలు గాఁగఁ జీల్చెదన్

క. అనుచున్ దనయుండాడెడు
ఘనవీరాలాపముపుడు ♦ కర్ణామృతమై
తనమూర్ఛఁ బోఁదోలంచిన
వనితామణి సరళ లేచి ♦ వాత్సల్యముతోన్. 93

క. ఔరా మత్కులభూషణ
యౌరా శౌర్యావతార ♦ యౌరా తండ్రీ
యౌరా నీబోఁటి సుతుం
డే రాజునకుండు నతఁడె ♦ కులధన్యుఁడురా. 94

క. పదియాఱేఁడుల వాఁడవు
కదనంబొకసారియే నిఁ ♦ గనియెఱుఁగవు నే
నదనెఱిఁగి నీకుఁదెలిపెదఁ
బదపోదమురమ్ము పుత్త్ర ♦ ప్రస్తుతిపాత్త్రా. 95

తే. అనుచుఁదనయుని నోదార్చు ♦ జననిఁజేరి
చెప్పఁగానంత దుఃఖమ్ము ♦ చేతఁగలఁగి
కన్నులను నీరుకాల్వలై ♦ కాఱుచుండ
భద్రవాపోయె నిట్టులా ♦ పదలఁదలఁచి. 96

సీ. కన్నవారలు నన్నుఁ ♦ జిన్ననాఁడే వీడి
చయ్యన నేగిరి ♦ స్వర్గమునకు
వలచినవరుఁడు నా ♦ వలపుఁ జూడకముందె
వీరలోకంబును ♦ జూఱగొనియెఁ
బెంచిననాయన్న ♦ ప్రేమమించుకలేక
క్రిందుమీఁదెఱుఁగక ♦ కినిసియాడె
ననుఁజేరనిచ్చిన ♦ న్యాయస్వభావుండు
వైరిచేఁ జెఱవోయెఁ ♦ బోరిలోన
నాత్మహత్యకు నొప్పదీ ♦ యంతరాత్మ
యేమిసేయుదు నెటఁబోదు ♦ నెవరిపాలఁ
బడుదునో దేవదేవా! కృ ♦ పాప్రభావ
యేల నావంటి దౌర్భాగ్య ♦ దాలు జగతి. 97

తే. అనుచుఁ బొక్కెడు భద్రన ♦ కూనను జేర్చి
చీరచెఱఁగునఁ గన్నుల ♦ నీరు దుడిచి
ప్రేమదొలఁకెడు చూపుల ♦ మోముఁజూచి
సరళ యిట్లనిపలికె నా ♦ సాధ్వికపుడు. 98

తే. పతిసతులు సర్వమొకటై ♦ పరఁగుకతనఁ
బతిప్రతిజ్ఞను నెఱవేర్ప ♦ సతికివలయుఁ
గాన నినుఁ గాచుభారంబు ♦ పూనుదాన
స్వామియాజ్ఞను దలఁదాల్చి ♦ ప్రబలుదాన. 99

తే. అనుచు నిద్దఱఁ దోకొని ♦ యరిగి సరళ
సర్వరక్షకు సర్వాత్ము ♦ సర్వవేద్యుఁ
దలఁచినకొలంది ధైర్యంబు ♦ దళుకులొత్త
రేయిఁబవలును నడచుచుఁ ♦ బోయిపోయి. 100

మ. నటదుత్తుంగతరంగమాలికలతోఁ ♦ నానాజలౌకాళితోఁ
దటభాస్వత్పటు పాదపవ్రజముతోఁ ♦ ధావత్ప్రవాహంబుతోఁ
జటులోద్ధూతవరాంబుశీకరలస ♦ చ్ఛాంతాచ్ఛవాతంబుతోఁ
నటరంజిల్లెడు శ్యామలానదిఁగనెన్ ♦ హర్షప్రకర్షంబుతోన్. 101

ఆ. అంత నా స్రవంతి ♦ చెంత నా మువ్వురు
దివ్యదృశ్యములను ♦ దేవదేవు
మహిమఁ జూచి చూచి ♦ మది సంతసిల్లుచుఁ
గొంతకాలముండి ♦ యంతమీఁద. 102

సీ. అలలపై నెలమి ను ♦ య్యేలలూఁగుచుండెడు
రాజహంసమ్ముల ♦ రహిని మీఱి
చప్పుడింతయులేక ♦ యొప్పుతో నడు నీటఁ
జెరలాడు చేఁపల ♦ చెన్ను మించి
భూరివేగమునఁ గం ♦ భీరజలమ్ములఁ
బాఱు నక్రమ్ముల ♦ భాతిఁ దెగడి
కడలిలోపల నల్ల ♦ కల్లోల మొనరించు
తిమితిమింగిలముల ♦ తెఱఁగుఁ దన్ని

యెంతయును జిత్రరీతుల ♦ నీఁదియాఁద
వీరులానది దాఁటిరి ♦ వేడ్కమీఱి
యిద్ధచరితులు భవముఁ ద ♦ రించుకరణి
నద్భుతమువారివారి వి ♦ హారసరణి. 103

తే. దాఁటి శ్యామలనీలీల ♦ ధైర్యధనులు
దైవమునె నమ్మి యూఁతగాఁ ♦ దనరి తనరి
యడవులను గుట్టలను బడి ♦ యలసియలసి
విడక రాత్రియుఁ బవలును ♦ నడచి నడచి. 104

ఉ. కాంచిరి కష్టముల్ సుకము ♦ కావడికుండలు వీనికెప్పుడున్
సంచలనంబు నొందక ప్ర ♦ శాంతమనస్కత సాధువృత్తితో
మించిన భక్తి నీశ్వరున ♦ మేయునిఁ గొల్వఁడు మీఱలంచు బో
ధించు మునీంద్రుచందమున ♦ నెంతయుఁబొల్చెధరాధరేంద్రముల్

క. హారావళి యను నాగిరిఁ
జేరంజని సరళసరళ ♦ చిత్రముతోడన్
భూరిమహీధ్రముఁ జూపుచు
నారమణికి భద్రికనిరొ ♦ నంచితసరణిన్. 106

సీ. నాసెలయేఱుల ♦ స్నానపానమ్ముల
నెలమితో నొనరించి ♦ చెలఁగుఁ డీరు
నాభవ్యతరువుల ♦ శోభిల్లుఫలముల
నాహార మొనరించి ♦ యలరుఁ డీరు
నాగుహాంతరముల ♦ నాగుణాకరులీల
భక్తితో ధ్యానించి ♦ పరఁగుఁ డీరు
నాపాలిశత్రులఁ ♦ జూపువాలనిలీల
మించుసేమమ్మున ♦ మెలఁగుఁ డీర

యనుచుఁ బల్కుఁ జూడుమీ ♦ యద్రిరాజు
మనకు భగవంతుఁడే యిట్టి ♦ ఘనునిఁ జూపెఁ
గాన నీమహానీయుని ♦ కడనయుండి
యీవిపత్సాగరముదరి ♦ యింపవలయు. 107

తే. అనుచు నాకొండమీఁదికి ♦ నరిగి యచటఁ
జక్కఁగాఁ బొల్చు నొక పర్ణ ♦ శాలఁ గట్టి
యందు వసియించుచుండిరి ♦ హర్షధాముఁ
డగు పరాత్పరుఁ డేవారి ♦ నరయుచుండ. 108

మ. అటమందారుఁడు ధర్మపాలునగరిన్ ♦ హర్షంబుతోఁ జేరియం
తటభద్రిన్ వెదకించియెచ్చటను ద ♦ త్తన్వింబురిన్ గానమిన్
గుటిలాత్ముండని మాళవేంద్రుఁ జెఱన్ ♦ గ్రూరంబుగాఁ బెట్టి తా
నటు నాపట్టణమందె యుండెఁ బ్రజ ♦ హాహాకారముల్ సేయఁగాన్

మాలినీ.

మతిజితరిపుసూత్రా ♦ మంగమాంబాసుపుత్రా
ప్రతికనినుతిపాత్రా ♦ రాజరాజేంద్రమిత్రా
అతులగుణపవిత్రా ♦ అచ్ఛతేజోబ్జమిత్రా
సతతశుభచరిత్రా ♦ సజ్జనోద్యానచైత్రా. 110

గద్య.

ఇది శ్రీ పరమేశ్వరకరుణాకలితలలితకవితాకలిత శ్రీ రామలక్ష్మాంబా బుచ్చివేంకయామాత్యతనూజాత సకలసజ్జనవిధేయ ఆదిపూడి సోమనాథనామధేయ ప్రణీతంబయిన శ్రీ విజయేంద్ర విజయంబను సుప్రబంధంబునందు ద్వితీయాశ్వాసము.

శ్రీ

విజయేంద్ర విజయము.

తృతీయాశ్వాసము.

క. శ్రీవైభవ దేవేంద్రా
కేవల విద్యాప్రచార ♦ కృష్ణమహీంద్రా
పావన గుణగణసాంద్రా
రావుకులక్షీరజలధి ♦ రాకాచంద్రా. 1

క. ఆలింపుము మందారం
డాలీల న్ధర్మపాలు ♦ ననుపమశీలుం
జాలిగొనక చెఱలోనిడి
యేలెన్మాళవము ప్రజల ♦ కెల్లను బులియై. 2

క. ఆఱేఁడు లిట్లుగడచిన
నాఱేఁడుల ఱేనిసుతకు ♦ హర్షలతకుఁ జే
కూరెను యౌవనరాజ్యం
జేరును వర్ణింపఁగాని ♦ యింపున్నింపెన్. 3

తే. అవయవంబులు స్ఫుటములై ♦ యలరఁదొడఁగె
వింతగా మేనిలోనొక ♦ కాంతిగలిగె
స్వరము హృద్యమ్ముగా మాఱె ♦ సౌరుమీఱె
బాలయీలీల నప్పుడు ♦ కేళిసలిపె. 4

ఉ. చెంగుననెక్కి గుజ్జమును ♦ జేతులబంతులు దాల్చి యాడెడిన్
మంగళగీత జాతముల ♦ మాటికిఁ బాడుచు వీణమీటెడిన్
ముంగురులెంతయుం గదల ♦ ముచ్చటనుయ్యెల లూఁగుచుండెడి
న్పొంగిజలాశయమ్ముల వి ♦ నోదముమీఱఁగ నీఁదులాడెడిన్. 5

మత్తకోకిల.

ఎల్లవిద్దెలఁ బుట్టినిల్లయి ♦ యెంతయుం గరుణాళువై
తల్లినిన్మఱపించి వెల్గెడు ♦ ధర్మమార్గ వినోదయై
యుల్లమందుఁ బరేశునెప్పుడు ♦ నుంచికొల్చెడు భక్తయై
యెల్లరుం దనుమెచ్చుచుండఁగ ♦ నింతియొప్పెను ధన్యయై. 6

సీ. ఒకనాఁడకన్య ♦ యుచితరీతినిదండ్రి
దర్శింపనాతఁడు ♦ దయదలిర్ప
నమ్మకూర్చుండవే ♦ హర్షలతా యని
పీఠమ్ము వెట్టించెఁ ♦ బ్రియతనయకు
దానిపైఁగూర్చుండి ♦ తండ్రి నేనొకమాట
విన్నవింపఁగవచ్చి ♦ యున్నదాన
ననిన మాయమ్మరో ♦ యదియేమి తెలుపవే
వీనులవిందుగా ♦ విందుఁదల్లి
యనిన నామె మనమ్ములో ♦ నమలమైన
భక్తిపొరలుచువచ్చినఁ ♦ బరమపురుషుఁ
దలఁచి కన్నులయందుండి ♦ ధారగాఁగఁ
దొరఁగు హర్షజలమ్ములఁ ♦ దుడిచిపలికె 7

సీ. బ్రహ్మాండకోటుల ♦ భరియించి సతతమ్ము
కరుణాస్వరూపుఁడై ♦ కాపులువాఁడు
సుందరస్వర్గమో ♦ నందనోద్యానమో
కామధేనువొ కాక ♦ కల్పతరువొ

యననలరారునీ ♦ యార్యభూమి సృజించి
యురు కృపామృతమును ♦ గురిసినాఁడు
మూర్తిమై మదిని స ♦ ద్గుణముల నాటంగఁ
బ్రబలులౌ భక్తులఁ ♦ బంపినాఁడు
వారిలోపలఁ బూర్ణశు ♦ భ్రాంశువోలె
వెలుఁగుచున్నాఁడు బౌద్ధుఁడన్ ♦ విమలకీర్తి
ధరణినంతను దయచేతఁ ♦ దడుపఁబూని
సర్వమర్పించి చెలఁగిన ♦ శాంతమూర్తి. 8

తే. అమ్మహాత్ముని బోధామృ ♦ తమ్ముధరణి
నెఱపఁగానెంచి చెల్లెలి ♦ నెమ్మిఁగాంచి
యమ్మ సన్న్యాసురాలవై ♦ యలరుచుండి
ధర్మమంతటఁ జాటుమో ♦ నిర్మలాత్మ. 9

తే. అనుచుఁ బంపెను బరదేశ ♦ మమలకీర్తి
సర్వవినుతుఁడశోకుఁడన్ ♦ చక్రవర్తి
శాకమే కాని మాంసమ్ము ♦ చవిగొనండు
సాదరంబున నెల్లర ♦ నరయుచుండు. 10

క. అతని శిలాశాసనతతి
యతులితమై వెలయుచుండు ♦ నంతట నిపుడున్
వెతకిన నతనిసమానులు
క్షితలమ్మున నుండఁబోరు ♦ క్రూరులు నృపతుల్. 11

ఉ. ఎందఱు రాజు లిద్ధరణి ♦ నేలిరి గారు నృపాల కోటిఁ బూ
ర్ణేందునిమించి వెల్గెడున ♦ రేంద్రు నశోకునిఁ బోలినారె యా
యందము వేఱు చందము ద ♦ యాగుణకందము దానియందునే
కందును జూపఁజాలమిఁకఁ ♦ గల్పశతంబులు వేచి చూచినన్. 12

తే. అతఁడు మీ కేలు మగధనే ♦ యప్పుడేలెఁ
గాన మీరమ్మహాత్ముధ ♦ ర్మానుసరణిఁ
జెల్లెలిని నాదరించుచుఁ ♦ జెలఁగవలయు
మాంసభక్షణమును మాని ♦ మనఁగవలయు. 13

తే. పతితపావనభక్తహృ ♦ త్పద్మసదన
సూరులందఱు నభినవా ♦ శోకుఁడనుచు
నాదుజనకునిఁ బొగడంగ ♦ మోదమందు
భాగ్యమది నాకుఁ గల్గునే ♦ పరమపురుష. 14

ఆ. అనిన హర్షలతను ♦ నాగరమ్మునఁ జూచి
యమ్మ! భద్రతేదె ♦ యాదరింప
నేమిసేయువాఁడ ♦ నెక్కడఁజను చాఁడ
ననుచు నుమ్మలించె ♦ నవనివిభుఁడు. 15

తే. అంతలో నొక్కఁడరుదెంచి ♦ యధిప! యధిప!
క్రూరమృగములు గ్రామముల్ ♦ దూఱెఁదూఱె
భూవరుల కార్త రక్షణ ♦ భూషణంబు
కాన వెడలుము వ్యాఘ్రసం ♦ ఘములఁ దునుమ. 16

తే. అనిన వానికి నిదె వత్తు ♦ ననుచుఁ దెలిపి
పంచి హర్షలతం జూచి ♦ బాల! చెపుమ
వ్యాఘ్రమును మాంసహారిని ♦ వసుధనేల
దేవుఁడు సృజించి శౌర్యంబు ♦ దీసికొసఁగె. 17

తే. అనినఁ జిఱునవ్వు నవ్వి ♦ యన్న మిన్న
కన్న తండ్రికి మనమున ♦ నున్న చిన్న
సంశయమ్మును నెగఁజిమ్మ ♦ చతురసరణిఁ
బలికెనిట్టులు వినయమ్ము ♦ దళుకులొత్త. 18

చ. తమతమ జట్టువీడనివి ♦ ధర్మ్మలజంతుల నాజ్ఞవెట్టఁగా
సమద మృగోత్కరమ్ములను ♦ సంసృతిలో సృజియించిదేవుఁడ
క్రమముగఁజేర్చిబొబ్బలమె ♦ కర్మ్ములుగ్రామములందుఁజొచ్చినన్
మమునృజియించెవానిఁదును ♦ మాడఁగనార్తులయార్తిఁదీర్పఁగాన్

తే. సములనధికులతోఁ బోర ♦ శౌర్యమగును
దీనరైయుంటి దరిగెడు ♦ దానిమీఁద
కుఱికి వ్యాఘ్రంబుచూపెడు ♦ నుగ్రవృత్తి
క్రౌర్యమగుఁగాక కేవల ♦ శౌర్యమగునె. 20

చ. అనిన మహీంద్రుఁ డామెకను ♦ నమ్మరొ సృష్టినిజూచికాదె యీ
మనుజుఁడు నేర్చుచుండును స ♦ మస్తగుణంబులుగాన మాంసమున్
దినెడుమృగంబులం గనుచుఁ ♦ దేఁకువఁబ్రాణులఁజంపికూరిమిన్
దనకశనంబుచేసికొను: ♦ దప్పనియెంచక మానవుండిలన్. 21

చ. అనినఁగృపా స్వరూపయగు ♦ నాసుతయిట్లను మీనుమీనులన్
దినఁగనుజూచి మానవుఁడు ♦ దెంపునమానవునిన్ భుజించునే
మనకుఁ బరాత్పరుండు పెరి ♦ మన్ దయచేసిన బుద్ధిఁజూపఁగాఁ
జనదె సమస్తకార్యముల ♦ సర్వమెఱింగిన మీకుఁ దెల్పనే. 22

తే. ప్రాణిప్రాణంబు దీయుట ♦ పాపమంచుఁ
దెలియఁడెవ్వఁడు జిహ్వను ♦ ద్రిప్పలేక
నరకమార్గంబులోఁ బడి ♦ సరకుగొనక
వంచనముసేయఁ బూనునీ ♦ శ్వరునిగూడ 23

తే. అనుడుఁ జిత్తంబు వరకృపా ♦ యత్తమగుడు
నమ్మ! నమ్మ్రము నేనుమాం ♦ సమ్ముదినను
గాని వేఁటనురణమునఁ ♦ గడఁగినపుడు
ప్రాణులను జంపకుండఁగాఁ ♦ బరఁగుటెట్లు. 24

తే. అనిన ధర్మమ్ములన్నియు ♦ నరసినట్టి
పరమకోవిదయగుట నా ♦ భవ్యచరిత
హర్షలతసెప్పె నివ్విధి ♦ నవనిపతికిఁ
జక్కఁగాఁ దెలియునట్లు ని ♦ స్సంశయముగ. 25

తే. క్రూరమృగములఁ వైరులఁ ♦ గూల్చుటరయఁ
బ్రజల రక్షించుటకుఁ గాన ♦ రాజులకును
ధర్మమైయొప్పు దీనిని ♦ దప్పువార
లిందునందును సౌఖ్యమ్ము ♦ లందలేరు. 26

మహాస్రగ్ధర.

జనకా నీవెంట వత్తున్ ♦ సరసరపులులన్ ♦ జంపిచెండాడితెత్తున్
వనమున్ వేవేగఁజొత్తున్ ♦ వనమృగతతులన్ ♦ వాలునన్ జీల్చివైతున్
ననునేఁజెప్పంగఁజాలన్ ♦ నవనవవిధులన్ ♦ స్సంచరింతున్ గలంతున్
గనమీరల్ నాదుశక్తిన్ ♦ గడఁగెడుసుగతిన్ ♦ గాఢశౌర్యప్రస
క్తిన్. 27

తే. అనుచుఁజేలమ్ము నెగఁగట్టి ♦ యాడుచుండు
కొంగుఁజక్కఁగదోఁపి ముం ♦ గురులదువ్వి
వేణిఁ జొల్లెముగాఁబెట్టి ♦ వీరరసముఁ
గుర్మరించుచు మోమునఁ ♦ గొమ్మనిలిచె. 28

తే. చూచిభూవిభుఁ డామెను ♦ జోద్యమంద
యమ్మ నాచిన్నిముద్దుల ♦ గుమ్మరమ్మ
వేఁటలోనీవు విహరించు ♦ విధముఁగాంచి
ధన్యుఁడయ్యెద మత్ప్రియ ♦ తనయ! యనియె. 29

ఉ. అంతట వారలిర్వురుహ ♦ యంబులనెక్కి కృపాణపాణులై
వింతగ నందఱుంగనఁగ ♦ వేఁటకువెళ్ళిరి ధంధణార్భటిన్

బంతములాడుచుఁ శునక ♦ వర్గముఁదోఁగొని సాధనాళితోఁ
జెంతలముందు వెన్కలఁబడి ♦ సిద్ధులుబోయలుగొల్చుచుండఁగాఁ

తే. జనకుఁడును బిడ్డయీరీతిఁ ♦ జనివనమ్ముఁ
జొచ్చివిడిసిరి యంతటఁ ♦ జుట్టునుట్టు
హర్షలతచూచి యానంద ♦ మఁగు మునిఁగి
తండ్రికిట్టులు పలికెను ♦ దామయోక్తి. 31

తే. విశ్వపతి మందిరమ్మున ♦ వేడ్క మీఱ
గుండ్రమైపొల్చు బల్లయీ ♦ క్షోణితలము
లీలగా నావసంతుఁడీ ♦ మాలియిడిన
చారుతరపుష్పగుచ్ఛమ్ము ♦ భూరివనము. 32

సీ. పలురకమ్ములపూల ♦ పరిమళమ్ములఁగూర్చి
నాసకు నొడగూర్చు ♦ నవ్యసుఖము
పలుతెఱంగుల పక్షి ♦ కులరవంబులఁగూర్చి
వీనులకును గొల్పు ♦ విందుసతము
వివిధవృక్షమ్ముల ♦ వింతగా జతఁగూర్చి
యొదిగించు నిదె నయ ♦ నోత్సవమ్ము
సుమరసమ్ములనెల్లఁ ♦ జోద్యమ్ముగాఁగూర్చి
జిహ్వకుఁ దేనెచేఁ ♦ జిలుకుమదము
చాలఁగి యిట్టులు చిత్రివి ♦ చిత్రగతులఁ
బరమపూరుషమహిమాప్ర ♦ భావిభవముఁ
దెల్లముగఁ నందమెఱఁగెడు ♦ తెన్నునందుఁ
జాటుచున్నది చూడుఁడీ ♦ చారువనము. 33

సీ. ఒడలికినెంతయు ♦ వడగాలిసోఁకుచు
దుమ్ముమైఁ గ్రీష్మగ్రీ ♦ ష్మమ్మునందుఁ

గాన నభ్యంగన ♦ స్నానమ్ముఁగొనరించె
వనలక్ష్మి చక్కఁగా ♦ వర్షమందు
నెమ్మితోఁ గూర్చుండి ♦ నీరెండలోపలఁ
దడియార్చుకొనె శర ♦ త్సమయమందు
గమగమ వాసనల్ ♦ గ్రుచ్చుచుండెడునట్లు
హిమకాలమందు ధూ ♦ పమునుబట్టెఁ
దలనునంటిన పొట్టును ♦ దులిపి దులిపి
చిక్కెడలించుకొనియెను ♦ శిశిరమందు
నెల్లనగలను దాల్చి స ♦ ర్వేశుకరుణ
నెంతమెఱసెనో కనుఁడీవ ♦ సంతమందు. 34

తే. అడవినార మహద్దశ ♦ యందుఁబెట్టి
దానిచేఁదన్నుఁ దనచేత ♦ దానినెలమిఁ
గాచుచుండును వ్యాఘ్రసం ♦ ఘంబు జగతి
నీశ్వరునిసృష్టివైచిత్ర్య ♦ మేమిచెపుదు. 35

తే. అనెడునంతలోన ♦ నావలనొకవంక
భయముచేతగుండె ♦ బ్రద్దలగుడుఁ
జెట్లమీఁదనుండి ♦ చిన్నపిల్లలతోడఁ
గోఁతులఱచి కొనుచుఁ ♦ గూలెనవని. 36

తే. అంతవ్యాఘ్రమొకటి ♦ యిచ్చటికరుదెంచె
బోయలదిగొఁగొట్టు ♦ పులిపులియని
బల్లెములను జేతఁ ♦ బట్టికేకలువేయ
నపుడుహర్షలతమ ♦ హాగ్రహమున. 37

క. పలకనువాలుం జేకొని
పులికెదుటను నిల్చెనదియుఁ ♦ బొంచిపయికిఁదా

నలుక మెయి నెగురఁబలకక
జులుకన గానడ్డమిడియె ♦ సూటిమె ఱయఁగాక. 38

ఆ. ఇటుడాలునడ్డ ♦ మిడితనకత్తితోఁ
బొట్టజీల్చివైవ ♦ బొబ్బపెట్టి
భూమిమీఁదడొల్లి ♦ పులిప్రాణములవీడె
హర్షలతను బాగడి ♦ రందఱపుడు. 39

క. వీరమణీ! రావేయని
కూరిమితో వెన్నుదట్టి ♦ కూఁతుశిరముఁ బా
మూరుకొనెమనుజనాథుఁడు
సారెకుఁగనులందుహర్ష ♦ జలములురాలక. 40

తే. అంతరాకన్నె తండ్రికి ♦ నమలభక్తి
మ్రొక్కియిట్లనెఁ బరమేశుఁ ♦ డక్కజముగఁ
బులికి మృదుతరమైనట్టి ♦ పొట్ట నిడియెఁ
గాననేఁ జీల్చఁగల్గితిఁ ♦ గంటివినుతి. 41

తే. అనెడులోపల బోయలు ♦ వనముఁ దిరిగి
భక్తికొలఁదిగఁ బండులు ♦ పలురకములు
పూవుఁదేనియతోఁ దెచ్చి ♦ మ్రొక్కినిల్చి
యంత భూకాంతుఁడెంతయు ♦ నలరునట్లు. 42

సీ. పనసపండులఁ గోసి ♦ తొనలుగా విడఁదీసి
యుంచె నాకునవాని ♦ నొక్కబోయ
మంచిమామిడిపండ్ల ♦ మించు కత్తినిగోసి
ముక్కలుగాఁ బెట్టె ♦ నొక్కబోయ
వెలఁగపండులయందుఁ ♦ గల గుజ్జుఁదగఁదీసి
యొక్కచో నిడియెమ ♦ ఱొక్కబోయ

పువ్వుతేనియ వంచి ♦ పొలుపగుదొన్నెలఁ
జక్కఁగా నించెఁ దా ♦ నొక్కబోయ
యొకఁడు వీచుచునిలఁబడె ♦ నొక్కవంక
నొక్కఁడేలల వినిపించె ♦ నొక్కవంక
నొకఁడు పలురవములు పల్కె ♦ నొక్కవంక
నొకఁడు విలువిద్దెలనుజూపె ♦ నొక్కవంక. 43

ఉ. అప్పుడుతండ్రియుఁ సుతయు ♦ నాఫలముల్ భుజియించుచుండఁగాఁ
జప్పన నొక్కకాజెనుము ♦ చక్కఁగ వారలపైకి దూకినన్
గొప్పననారిఁగూర్చి యొక ♦ క్రూరతరంబగు బాణరాజ మా
యొప్పులకుప్పనాటెను మ ♦ హోగ్రత దాసి లలాటముచ్చిపోన్.

క. గిరగిరఁదిరుగుచు నిలఁబడి
తొఱగెను బ్రాణంబులంత ♦ దుష్టమృగంబున్
బోరిగొనిన తనసుపుత్రిని
బరమాదర దృష్టిఁజూచి ♦ వాత్సల్యముతోన్. 45

తే. హర్షలతతలపైఁదన ♦ హస్తముంచి
యమ్మనూఱేండ్లు బ్రతుకవే ♦ యనుఁగుబిడ్డ
కొండవలెవచ్చిగండమ్ము ♦ కొనకుమంచు
వలెను దాఁదేలిపోయెను ♦ బాలనేఁడు. 46

తే. అనినఁజూచితిరాతండ్రి ♦ యాకులలము
తినెడుదీనికినెంతటి ♦ తెగువగలదో
యొక్కొక్కప్పుడు పులినేని ♦ నుక్కడంచు
నిలను శౌర్యంబు మాంసహా ♦ రులకె కాదు. 47

ఆ. ప్రబలమైనబలము ♦ పశువులకున్నను
జగతినిండశత్రు ♦ చయములున్న

బుద్ధిబలముచేత ♦ భువిలోన మనుజుండు
వీనినన్ని నోర్చి ♦ వెలయుచుండు. 48

తే. ఎంతబలమున్న శౌర్యమ ♦ దెంతయున్న
నొక్కప్రాణమ్ము చేనిది ♦ యుక్కడంగె
నెట్టిబుద్ధిని మనకిడె ♦ నీశ్వరుండు
గాంచి సుఖముల నాతనిఁ ♦ గాంచుకొఱకు. 49

క. అనుచుసుఖాలాపమ్ములు
జనకునితోఁ దనయయాడు ♦ సమయమునఘ నా
ఘనముఱిమినట్లు రవములు
మనములు సంచలనమందు ♦ మాడ్కి వినఁబడెన్. 50

కవిరాజవిరాజితము.

పులులిరువంకల ♦ బొబ్బలువెట్టుచు ♦ భూరిభయంకర రూపములన్
దలఁకకవచ్చెను ♦ ధైర్యవినోదులు ♦ దండ్రియుబిడ్డయుదర్పముతోన్
దలయొకవంకకుఁ ♦ దర్లిరి కత్తులు ♦ దాల్చిహయమ్ముల నెక్కివడిన్
జెలఁగుచు బోయలు ♦ సింహనినాదము ♦ సేయుచు వెంటనుగొల్చి చనన్. 51

ఉ. అక్కడఁ బర్వతంబుపయి ♦ నావిజయేంద్రుఁడు మాతశిక్షచేఁ
జక్కఁగ నెల్లవిద్దెల వి ♦ శారదుఁడై సమరాగమంబునం
దక్కజమైనపాండితిని ♦ నర్జునుమించి ప్రతాపభీష్ముఁడై
యక్కరుణాళునీశ్వరుని ♦ యాదరదృష్టిఁ బ్రవర్ధమానుఁడై. 52

సీ. వీరలక్ష్మి వసించు ♦ విపుల సఘాస్థలం
బన వక్షము విశాల ♦ మగుచుఁజెలఁగ
బ్రహ్మతేజంబును ♦ బ్రహ్మరంజిల్లెడు
పద్మపీఠంబయి ♦ వదనమొప్ప

నయనాబ్జములు దయా ♦ నాట్యరంగంబులై
యెనలేనికాంతుల ♦ నీనుచుండ
శౌర్యసాగర జన్య ♦ సముదగ్ర వీచికా
ద్వయమన బాహువుల్ ♦ దనరుచుండ
నూరులేమని చెప్పను ♦ వీసులలరి
యారయని తలలూఁచెడు ♦ నట్లు మెఱయ
భవ్యయావన సామ్రాజ్య ♦ పట్టభద్రుఁ
డగుచు వెలుఁగొందె మధ్యంపు ♦ నాపుక్రవోలె. 53

తే. ఇట్లువిలసిల్లు నావిజ ♦ యేంద్రుఁ డెపుడుఁ
దనకుఁ దల్లియు గురువయి ♦ తనరుచుండి
యన్నివిధముల నరసెడు ♦ నమలమతికి
సరళకతిభక్తి సేవలు ♦ సలుపుచుండు. 53

తే. మఱియు భగవంతు సద్గుణ ♦ మహిమఁదలఁచి
మేనఁబులకాంకురమ్ములు ♦ మించుచుండఁ
గనులహర్ష జలమ్ములు ♦ గాఱుచుండ
నద్భుతానంద పరవశుఁ ♦ డగుచునుండు. 55

సీ. ఒకసారి పరమేశు ♦ నుత్సంగ మబ్బిన
యట్లైన నెంతయు ♦ నలరుచుండు
నొకసారి భగవంతు ♦ నకలంక వాక్యముల్
వినఁబడినట్లైన ♦ వీనులొగ్గు
నొకసారి తనదేవుఁ ♦ డుద్ధరింపఁగ నెంచి
నట్లైన హస్తమ్ము ♦ లట్లెచాఁపు
నొకసారి తనలోటు ♦ లకు స్వామికినిసిన
యట్లైన దుఃఖాగ్ని ♦ యందుఁగ్రాఁగు

నిట్లు నిర్మల భక్తిచే ♦ నెనఁగుచుండి
న్యాయమార్గమ్ము లోపల ♦ నడచుచుండుఁ
గరుణయును న్యాయమెచ్చటఁ ♦ గాంచునచట
సర్వమయుఁ గాంచి నట్టులు ♦ సంతసిల్లు. 56

తే. ఇట్లు తల్లినిఁ బరమేశు ♦ నెలమితోడఁ
గొలుచుచుండియుఁ దండ్రికిఁ ♦ గలిగినట్టి
దుర్దశఁ దలంచి వైరిపై ♦ దూఁకమందు
మాతయాజ్ఞ నిరీక్షించి ♦ మసలుచుండు. 57

క. ఇటులుండఁగ నొకదినమునఁ
దటుకున నరుదెంచి సరళ ♦ తననేత్రములన్
బొటపొట నీరుంగార్చుచు
నటమటతో నిట్టులనియె ♦ నాపుత్రునకున్. 58

చ. తుదిమొదలంట విద్దెలను ♦ దొరపుఁగూరిమి నేర్పినాను నన్
ముదమునఁ దేల్పఁగాఁ దగదె ♦ పోయి భవజ్జనకున్ మహాత్మునిన్
మదమునఁ బట్టినట్టి కృప ♦ మాలిన యాఖలు నోర్చి రాఁగదే
యదిచను నీకుఁగాదె విజ ♦ యేంద్ర! కుమార! వివేకసాగరా

తే. తల్లిదండ్రుల వెతఁ దీర్పఁ ♦ దలఁపఁడేని
దైవభక్తిని జిత్తమ్ముఁ ♦ దడపఁడేని
నరుల నాజినిఁ జీల్చి చెం ♦ డాడఁడేనిఁ
గలుగ నేటికి క్షత్రియ ♦ కులమునందు. 60

సీ. ఈవిజయేంద్రుఁడే ♦ యెల్లవిద్దెలఁ దేఱి
ఖ్యాతి నల్దిక్కులఁ ♦ గాంచునంచు
నీ విజయేంద్రుఁడే ♦ యెంతయు శౌర్యంబుఁ
జూపి వైరులఁ దెగఁ ♦ జూచునంచు

నీవిజయేంద్రుడే ♦ యెలమితో దీనులఁ
బోషించి సత్కీర్తిఁ ♦ బొందునంచు
నీవిజయేంద్రుఁడే ♦ యీశ్వర భక్తిలో
నిరతుఁడై ధర్మాన ♦ నెగడునంచుఁ
జెప్పుచుండిన నీతండ్రి ♦ చెఱను బడియె
నతని విడిపించి తెచ్చుట ♦ యర్హమయ్య
పూతచారిత్రమును జాటఁ ♦ బోఁగదయ్య
యిద్ధగుణసాంద్ర! నావిజ ♦ యేంద్ర! చంద్ర! 61

క. అనినన్ జేతులు మోడిచి
జననీ నీయాజ్ఞమీఱఁ ♦ జాలక యుంటిన్
గొనకీనాఁటికిఁ గలిగెను
జననము సఫలమ్మనొందు ♦ సమయము నాకున్. 62

ఉ. మజ్జనకుం గృపామయుని ♦ మాన్యచరిత్రునిఁ బట్టినట్టియా
సజ్జనవైరిపై నడరి ♦ సంగరమందు జయించి తండ్రినీ
వజ్జకుఁ దెచ్చి మ్రొక్కెదను ♦ భావములోఁ బరమేశు నెంచుచున్
మజ్జననీ కృపామతిని ♦ మాటికి దీవనలిచ్చి పంపుమా. 63

తే. అనుచు హర్షభరమ్మును ♦ నాఁపలేక
కనుల సంతోషబాష్పముల్ ♦ గ్రమ్ముచుండ
జనని పాదాబ్జముల నానె ♦ సరళయుపుడు
దీవనలొసంగె చిన్నని ♦ లేవనెత్తి 64

క. లెమ్మా విజయేంద్ర వడిన్
దెమ్మా నీజనకు నిటకు ♦ దీవనలంగై
కొమ్మా నాప్రియతనయా
పొమ్మా దేవుండు నిన్నుఁ ♦ బ్రోచు నిరతమున్. 65

తే. వంగనేలుచునుండుమ ♦ ద్భ్రాతశౌరి
సంగరాంగణభీముండు ♦ సరగనతనిఁ
జేరి పోరికిఁబురికొల్పి ♦ భూరిజయము
గొమ్ము నాపుత్త్రరత్నమ ♦ పొమ్ముపొమ్ము 66

తే. అనిన దట్టినిఁగట్టి దే ♦ హమ్మునంటఁ
గవచమును బెట్టి తలపాగ ♦ గట్టి బాహు
పురులఁ దగిలించుకొనిపాద ♦ ములకు మంచి
రక్షలనుగూర్చి పరమేశు ♦ రక్ష వేఁడి. 67

తే. ఒక్కభుజమునఁ జాపంబుఁ ♦ జక్కఁ దాల్చి
బాణములపొది మఱియొక ♦ వైపుఁగట్టి
యొక్కచేతను గత్తి మ ♦ ఱొక్కచేత
డాలుగీలించి వెడలెన ♦ బ్బాలుఁడార్చి. 68

తే. వెడలి యివ్విధిగిరిదిగు ♦ వీరవరుఁడు
ధరణిపయి కాలుమదగజేం ♦ ద్రునట్టుఁజూచి
యోచిమేరువుడిగ్గు మృ ♦ గేంద్రుకరణి
భూరిశౌర్యావతారమై ♦ పొల్చుచుండె. 69

సీ. అటహర్షలతతాను ♦ హయమెక్కి వేఁటాడు
        తఱిఁబులింగని తేజి ♦ కరము బెదరి
భట్టుననుఱికెను ♦ బాణవేగమ్మునఁ
        బట్టనెవ్వరికిని ♦ వశముగాక
రాళ్ళుఅప్పలఁగాని ♦ ముళ్ళగుండ్లనుగాని
        సరకుసేయకపాఱె ♦ సరభసమునఁ
బరువెత్తి యిట్టులు ♦ ఘట్టునఁబడఁద్రోసె
        నామెనునంతట ♦ నదియుఁగూలె

నంతలోపల వ్యాఘ్రంబ ♦ దట్టెవచ్చి
యొక్కపెట్టున దానిపై ♦ కుఱికిపట్టి
గోళ్ళతోఁజీల్చి రక్తంబుఁ ♦ గ్రోలుచుండె
మూర్ఛలోపల నక్కన్య ♦ మునిఁగియుండె. 70

క. అత్తెఱువున విజయేంద్రుం
డత్తఱిఁ బోవుటనుబట్టి ♦ యప్పులినేసెన్
దుత్తమురై యిలఁగూలఁగ
నిత్తెఱఁగుననుండుఁ గాదె ♦ యీశ్వరుమహిమల్. 71

ఉ. అవ్విజయేంద్రుఁ డంతఁగనె ♦ నావలబోరలఁ బడ్డ దానికా
పెవ్వరులేని దానిఁబర ♦ మేశ్వరుఁడేగతి యంచుమూర్ఛలో
నవ్విధినుండుదానిఁ దన ♦ హస్తమునందిడి ఖడ్గమప్పుడున్
నివ్వెఱఁగొల్పుదానిఁ గడు ♦ నెత్తుటఁదోఁగుచునుండుదానిఁదాన్

ఆ. చూచియోర్వలేక ♦ చువ్వతెఱంగున
నొక్కపరుగులోన ♦ నెక్కికొండఁ
దల్లిభద్రిలకును ♦ దానిట్టులనియెను
జాలివొంది యపుడె ♦ చనెదునట్లు. 73

తే. అమ్మ! యొకకొమ్మ చెప్పంగ ♦ నలవికాదు
మూర్ఛమునిఁగిన దక్కటా! ♦ బోరలఁబడి
గుజ్జమును బట్టి యొకపులి ♦ గొఱుకుచుండఁ
జంపితిని మీరునామెర ♦ క్షింపవలయు. 74

తే. అనిన నాతని మెచ్చుచు ♦ నాక్షణంబ
కొంతజలమును వస్త్రముల్ ♦ గొన్నిగొంచు
సరళయును భద్రిలావీరు ♦ సరణిఁజనిరి
హర్షలతయున్న చోటికి ♦ నతిరయమున. 75

తే. అంత విజయేంద్రుఁడవ్వారి ♦ యనుమతిఁగొని
తండ్రివిడిపించు కోరిక ♦ తన్నుఁదఱుమ
నీశ్వరునిభక్తిఁ దలఁచుచు ♦ హృదయసీమ
వంగదేశపు మార్గంబు ♦ పట్టిచనియె. 76

తే. అంత భద్రియుసరళయు ♦ హర్షలతను
జేరిమెల్లఁగ నక్కన్య ♦ చేతనున్న
ఖడ్గమునుదీసివైచిరి ♦ గాలిపీల్వ
వెలికలఁబరుండఁ బెట్టిరి ♦ విసరిరపుడు. 77

తే. భద్రి తడిబట్టచే నామె ♦ వదనమెల్ల
దుడిచెఁజక్కఁగ రక్తమ్ము ♦ దొరఁగినట్టి
చోటులెల్లను గడిగెను ♦ శుభ్రముగను
దెల్లముగ హర్షలతయని ♦ తేటపడెను. 78

తే. అప్పుడాశ్చర్య మగ్నయై ♦ హర్షలతను
జూచుభద్రి మొగమ్మునఁ ♦ జూడ్కినిలిపి
సరళపల్కెను నోభద్రి ♦ సరగఁదెల్పు
మీమెయెవ్వరో వినెదనే ♦ నెలమిమీఱ. 79

తే. అనినసరళకు నిట్లనె ♦ నమ్మ! వినుము
ఈమె నా మేనగోడలే ♦ నేమిచెపుదు
దీనిమూఁడవ మాసానఁ ♦ దీనెఁదల్లి
పెట్టి నాయొడిలోపల ♦ బిడ్డదీని. 80

తే. ఏనువిడనాడివచ్చిన ♦ నీశ్వరుండు
మరల నాయొద్దకేతెచ్చి ♦ మహిమఁజూపె
నదిగొఁగన్నులు దెఱచెనా ♦ యానపడుచు
నున్నదొక యింతత్రాగింతు ♦ నుదకమిపుడు. 81

తే. అనుచు నీరను ద్రాగింప ♦ హర్షలతయుఁ
దెల్విచక్కఁగ వచ్చినఁ ♦ దేఱిచూచి
భద్రి నత్తాయనుచుఁబిల్చి ♦ పడెనుమీఁద
నత్తయునుగౌఁగిలించెను ♦ హర్షలతను. 82

తే. అప్పుడన్యోన్యమును వార ♦ లగపఱచిన
యచ్చమౌప్రేమఁ గనుఁగొని ♦ యమలసరళ
ప్రేమసాగరుఁ బరిపూర్ణు ♦ విమలచరితు
సర్వసాక్షిని సర్వేశు ♦ సంస్మరించె. 83

ఆ. అంతభద్రినడిగె ♦ నాహర్షలతయప్పు
డత్తయెవ్వరీమ ♦ హాత్మురాలు
చెప్పవమ్మ యీవి ♦ చిత్రమ్ములెల్లను
విశ్వవిభుని మహిమ ♦ విశదపడఁగ. 84

చ. అనుటయు భద్రియిట్లనియె ♦ హర్షలతావిను మీమెధర్మపా
లుని వరపత్నియీ సరళ ♦ లోకములోపల నీమెఁబోలు సా
ధ్వినిఁ గనలేమునిన్నటను ♦ దీఱ్పఁగనుండిన యాపులిన్వడిన్
దునిమిన వీరుఁడీసతిసు ♦ తుండసమానపరాక్రముం డిలన్. 85

క. అనుమాట వినినతోడనె
ఘనభక్తిని సరళపాద ♦ కంజాతములన్
దనశిరమిడి మందారుని
తనయామణి హర్షలతకృ ♦ తజ్ఞతఁదెలిపెన్. 86

ఆ. అపుడు హర్షలతను ♦ ననుపమప్రీతితో
నెత్తియమ్మ వచ్చి ♦ తేలయుడవి
ననుచు సరళయడుగ ♦ నబ్బాలవినిపించె
జరగినట్టి కతను ♦ సంగ్రహముగ. 87

తే. అంత నాముగ్గురనుగూడి ♦ యద్రిమీఁది
కరిగి సుఖముండిరిచ్చటఁ ♦ గానలోన
సార్వభౌముఁడు వేఁటాడి ♦ సరగవచ్చి
యెంతవెతకిన సుతజాడ ♦ యింతగనమి. 88

ఉ. ఆననిరాశఁ జేసికొని ♦ హాయని వంతమునింగి యీశ్వరా!
యీసుననేను జల్పిన వె ♦ యివ్విధినన్ను దురంతచింతలోఁ
ద్రోసెనుగాని హర్షలత ♦ దోసమెఱుంగదు దాని నేలొకో
గాసిలి యార్వవ్యాఘ్రపుము ♦ ఖంబునఁ ద్రోసితివక్కటా విధీ.

తే. అనుచుఁ జింతాభరమ్మున ♦ నడలియడలి
చేరియోదార్చు వారలె ♦ వ్వారు లేమి
సార్వభౌముండు గర్వమ్ము ♦ సర్వముడిగి
వచ్చిచేరెను మాళవ ♦ పాలుపురము. 90

మాలినీ. సరసవినుతిరక్తా ♦ సాధురక్షానుసక్తా!
దురితతతివిముక్తా ♦ దుఃఖశాంతి ప్రసక్తా!
పురజన హితసూక్తా ♦ పూతసంతోషభోక్తా!
పరమపురుషభక్తా ♦ పావనాచారయుక్తా! 91

గద్య. ఇది శ్రీపరమేశ్వర కరుణాఫలిత లలిత కవితాకలిత శ్రీ రా
మలక్ష్మాంబాబుచ్చివేంక యామాత్య తనూజాత సకల
సజ్జనవిధేయ ఆదిపూడి సోమనాథ నామధేయ
ప్రణీతంబయిన శ్రీ విజయేంద్ర విజయం
బను సుప్రబంధంబునందుఁ
దృతీయాశ్వాసము.

శ్రీ

విజయేంద్రవిజయము.

చతుర్థాశ్వాసము.

క. శ్రీయుత సుగుణకలాపా
వ్యాయామాదిక వినోద ♦ వర్ధనభూపా
న్యాయాచరణ దలీపా
నాయకకులదీప సూర్య ♦ నామోర్వీపా.

తే. అవధరింపుము విజయేంద్రుఁ ♦ డవ్విధిఁజని
వంగదేశపు మధ్యాన ♦ వఱలుచుండు
రంగపురి పేరఁబరఁగెడు ♦ రాజధాని
మోదమునఁ జొచ్చినడువీధిఁ ♦ బోవుచుండ.

సీ. ఎవ్వఁడో యివ్వీరుఁ ♦ డివ్వీటికరుదెంచె
నివ్వచ్చుఁ దలఁపించు ♦ నిభము వాఁడు
రాజపుత్రునిబోలె ♦ రంజిల్లుచున్నాఁడు
ఎకఱనశ్వంబేల ♦ చికఱదొకఱ
బుగ్గలమీఁదను ♦ బొల్చెడునునుకాంతి
బ్రహ్మచర్య ప్రభా ♦ వమును దెలిపె
మోమున మనరాజు ♦ పోలికయున్నది
దగ్గఱచుట్టమై ♦ తనరునేమొ

యనుచుజనులాడు కొనుచుండ ♦ నరిగియరిగి
నగరుఁజేరెడు సరికినా ♦ నగరవిభుఁడు
హర్మ్యమందుండి యవ్వీరు ♦ నట్టెచూచి
తోడితెమ్మని తనమంత్రి ♦ తోడఁదెలిపె. 3

తే. అంతసచివుఁడు పఱతెంచి ♦ యర్హమైన
గౌరవమొసంగి యతని భూ ♦ కాంతుకడకుఁ
దేఁగనరపతి గద్దియ ♦ దిగ్గనడిగెఁ
జేతులనుమోడ్చి యల్లుఁడు ♦ చెంతనిలిచె. 4

తే. అంతనరపతి యాతని ♦ నల్లుఁడనుచుఁ
దెలిసియుండని కతమునఁ ♦ దలఁకితలఁకి
యయ్యమీరెవ్వరని పర ♦ మాదరమున
నడుగ విజయేంద్రుఁడెలమితో ♦ ననియెనిట్లు. 5

తే. మాళవముజన్మభూమినా ♦ మాతసరళ
నన్నువిజయేంద్రుఁడందురు ♦ విన్నవింతు
ధర్మపాలనరేంద్రుండు ♦ తండ్రియనిన
గట్టిగామామయల్లునిఁ ♦ గౌఁగిలించె. 6

తే. ఇట్టులాలింగనమొనర్చి ♦ యెలమితోడ
నల్లునకుఁబీఠమొసఁగియ ♦ నంతరమున
దొర్లివచ్చెడుదుఃఖమ్ము ♦ తోడనృపతి
చెలియలెక్కడనున్నది ♦ తెలుపుమనిన. 7

తే. విభుఁడుచెఱవోయెభ్రాతదాఁ ♦ బేడియయ్యె
నెచటనుండిననేమయ్య ♦ యీశ్వరుండె
తనకుగతియనియొకయద్రిఁ ♦ తలమునందుఁ
జలుపుచున్నదియజ్ఞాత ♦ చర్యనేఁడు. 8

చ. చెలియలిభర్తకీడెపుడుఁ ♦ జేసియెఱుంగనిభూమిభర్తలో
పలఁబరమేశునిందలఁచి ♦ పాఁడిదొఱంగనిన్యాయభర్తదా
యలచెఱలోనఁబడ్డవల ♦ దావిడిపింపఁగఁజెప్పుమయ్యభూ
తలముననేమిశాశ్వతము ♦ ధర్మముఁబాసియడంగియుంటకున్. 9

చ. అనువిజయేంద్రుపల్కులకు ♦ నాత్మనునొచ్చినృపాలుఁడిట్లనెన్
విను తగరాధరాధరము ♦ వీఁకనుదాకిఁజయంబుగాంచునే
యనలముమీఁద నామిడుత ♦ యట్టుకడంగినప్రమందకుండునే
మనమననెంతయారిపున ♦ మానుషతేజముముందునల్లుఁడా. 10

క. రారాజుపేరుఁ జెప్పిన
నేరాజును మనకుఁదోడు ♦ నీయఁగడఁగునే
యారక తెగియించినచో
ఘోరమ్ములు గల్గుఁగాక ♦ కొనముట్టుదుమే. 11

తే. అనిన విజయేంద్రుఁ డాగ్రహ ♦ యుత్తుఁడగుచుఁ
బ్రళయచండాగ్ని వలెమండి ♦ పడుచుఁ బలికె
నాత్మగౌరవ మొకయింత ♦ యైనలేదె
యకటా! క్షాత్రము వడుగంటె ♦ నవనియందు.

చ. బలములనిమ్మనేనడరి ♦ భవ్యపరాక్రమ రేఖశోభిలన్
బ్రళయకృశానుకైవడిఁ బ్రి ♦ భానిభవంబునసార్వభౌము సే
నలమడియించినాజనకు ♦ నర్మిలిఁదెచ్చెదఁజూడులీలగా
బలెబలెయంచు నందఱు స ♦ భాస్థలులన్ గొనియాడునట్లుగాన్.

తే. అనిననల్లుని యుత్సాహ ♦ మునకు మెచ్చి
యార! విజయేంద్ర నీబోఁటి ♦ వీరుఁజూచి
విజయ లక్ష్మివరింపదే ♦ విమల చరిత
కాని సామమ్మునకు మొదల్ ♦ గడఁగవలయు. 14

తే॥ అనుడు విజయేంద్రుఁ డిట్లనె • నవనిపతికి
బలములకు శిక్ష నేర్పుచు • భవనసరణిఁ
గొంతకాలము గడపుదు • నింతలోన
నరిమనోగత మెఱుఁగనా • ననిన శౌరి. 15

మత్తకోకిల.

న్యాయశీలుని ధర్మపాలుని • న్యాయమే చెఱఁబెట్టఁగాఁ
హేయమైతమ స్వచ్ఛకీర్తికి • నిద్దిగూర్చెఁ గళంకముల్
న్యాయమార్గము దప్పువారల • కాపదల్ ఘటియిల్లెడున్
నాయనుంగు మఱందిఁ జేయుము • నాకబంధ విముక్తుఁగాఁ. 16

ఆ॥ ఇట్లు సార్వభౌము • నెచ్చరించెడు నట్లు
కమ్మవ్రాసి పంపి • కడఁకఁ జూప
సైన్యచయము నెల్ల • సంశిక్షితము సేయ
నల్లు వశము సేసి • యలరుచుండె. 17

సీ॥ అటఁ జక్రవర్తి దా • నంతఃపురములోన
నొంటిగానుండుచు • నోర్వలేని
దుఃఖాగ్ని లోఁబడి • దొరలుచు నటునిటు
వాపోయి నిట్టులు • వసుమతీశ
సర్వమంగళ వాసె • సర్వమంగళములు
నా మెతోనే పాసె • నాకు నవని
భద్ర నన్విడ నాపె • భద్రమ్ము లెల్లను
నాఁటితోనే వీడె • నాకు ధరణి
హర్షలత యేగె నాకున్న • హర్షమెల్ల
యూడ్చుకొని యేగ నయ్యయో! • యొంటినైతి
సార్వభౌమాంక మేల నా • శౌర్యమేల
యుర్వి నాబోఁటి దౌర్భాగ్యుఁ • డున్నవాఁడె. 18

క॥ అని వ్యాకుల పడుచుండెడు
జనపతిపతికడకు వంగ • జననాథుని క
మ్మను దెచ్చి యిచ్చె నొకఁడు
మనమటు కరగించి చదివె • మందారుండున్. 19

తే॥ చదివి యందలి సత్యంబు • చక్రనరసి
ధర్మపాలుని శీలంబుఁ • దలఁచి తలఁచి
యితని నిప్పుడు వదల న • రేశు లెల్లఁ
జులకనగఁ జూతురనుచుఁ దా • నులికి యులికి. 20

తే॥ శౌరితోఁ బోరి కొందునే • స్వర్గసుఖము
నంతతో వెతలన్నియు • నంతరించు
ననుచు నిశ్చయమును జేసి • కొని విభుండు
లేఖ యొకటి శౌరికి • లీల వ్రాసె. 21

తే॥ ధర్మపాలునిఁ బణముగా • ధరణి నొడ్డి
తొడరుచున్నాను సంగర • ద్యూతమునకు
నీకు నీక్రీడలోపల • నేరుపున్న
గెలిచికొనిపొమ్ము మఱఁదినిఁ • బలుకు లేల. 22

తే॥ అనుచు వ్రాసినకమ్మను • నతిరయమున
శౌరికడ కంపి రణధీరుఁ • జేరఁ బిలిచి
యాజికిని సేనలను గొల్వ • నాజ్ఞ యొసఁగి
యంతిపురిలోన నుచితకృ • త్యములనుండె. 23

తే॥ అచట నొకనాఁడు సరళ దా • నదిమీఁద
హర్షలత భద్రలనుగూడి • యలరుచుండి
సుతుఁడు దలఁపునకును రాఁగ • శుద్ధచరిత
యిట్లు పలుకంగఁ దొడఁగెను • నెంతయుఁ దమి. 24

ఉ. "నీతులఁదూఁగు మజ్జనకు ♦ నిల్ విడిపింపఁగ చూమఁ జేరినే
మాతరొ వారిసేనలన ♦ మానుషరీతినిఁ జించి వైరులన్
జేతులతీఁటఁబోఁజమరి ♦ చెచ్చెరఁ గెల్చెదఁ దండ్రిగారితో
నీతఱిఁ జేరి పొల్చెదను ♦ నిర్మలభక్తిని దేవుఁ గొల్చెదన్." 25

చ. అనుచుఁ బ్రతాపముల్ వలికి ♦ యాసుతుఁ డేగెను నేఁటిదాఁక నా
తని తెలుఁగేమియున్ గనము ♦ తాలిమిదూలఁగఁ జొచ్చె దేవుఁడే
తనకరుణా సువృష్టిని స ♦ దాతనభక్తులఁ బ్రోచుచుండు నా
తనిపయి భారమెల్లనిడి ♦ ధైర్యము పూనుట యర్హమెమ్మెయిన్

తే. అనుచుఁ గనులనుమూసి తా ♦ నతులభక్తి
విశ్వసాక్షిని హృదయాబ్జ ♦ వీథియందుఁ
గాంచి సంతోషమగ్నయై ♦ క్రాలుచుండె
హర్షలత యప్పుడొంటిగా ♦ నవలికరిగి. 27

సీ. ఒక్కవృక్షముక్రింద ♦ నొంటిగాఁ గూర్చుండి
తండ్రిదుర్దశలను ♦ దలఁచి తలఁచి
ననుఁబాసి నాతండ్రి ♦ ఘనశోకవహ్నిలోఁ
గ్రాఁగుచుండఁగ నాకుఁ ♦ బ్రాణమిడిన
రాకొమారుఁడు వోయి ♦ రణమునకై పిల్వఁ
గోపశోకమ్ములు ♦ గొలఁదిమీఱ
నెట్లుదా నడరునో ♦ యీవిజయేంద్రుండు
భండనమ్మున నెట్లు ♦ ప్రజ్వరిలునొ
యీశ్వరా! వీరికిద్దఱి ♦ కెవ్విధమున
హానిరాకుండ రక్షింపు ♦ మమితతోష
సర్వసజ్జన పరితోష ♦ శాంతిభూష
దండములొనర్తు నీకిదె ♦ ధర్మవేష. 28

ఆ. అనుచు హర్షలతయు ♦ నాసరశాదేవి
వేఱువేఱు చోట్ల ♦ విశ్వవిభునిఁ
గొల్చుచుండ భద్రి ♦ కుంస్త్రఁదానొకవంక
విమలభక్తి దేవు ♦ వేఁడెనిట్లు. 29

తే. హర్షలత విజయేంద్రున ♦ ర్ధాంగియగుచు
నలరుచుండఁగఁ జూచుభా ♦ గ్యమ్ము మాకుఁ
ద్వరఁగఁ దయచేయవే దేవ ♦ ధర్మభావ
శుభ్రకీర్తి రమాధవ ♦ సుప్రభావ. 30

క. ఇవ్విధి నాముప్వురుఁగడు
మవ్యపుభక్తిం బరేశు ♦ మదిఁగొల్చుచుఁ దా
మెవ్వగ వగలం బొందక
యవ్విభు కరుణాసువృష్టి ♦ నలరిరి గిరిపైన్. 31

ఆ. అంతవంగఁ బొల్చు ♦ నారంగపురమున
సార్వభౌము కమ్మ ♦ శౌరిఁ జేర
నతఁడు దానిఁ జదవి ♦ యతికుపితుండయి
యల్లునకును జూప ♦ నాతఁ డార్చి. 32

చ. దిరదిర భూమి తాఁ దిరుగ ♦ తీవ్రున ఘోటకధాటిఁ గొల్పెదన్
సరసర వైరి శీర్షముల ♦ సంగరభూమిని డొల్లనేసెదన్
బిఱబిర శత్రుమధ్యమున ♦ భీష్ముని మాడ్కిఁ గలంచి మించెదన్
బొరిఁబొరి హషణనీరముల ♦ పూరము నీకనులందుఁ గొల్పెదన్.

తే. అనుచు వీరావతారమై ♦ యడరునట్టి
యల్లువెన్నును దట్టియో ♦ యార్యవినుత
సేనలను రెండు భాగముల్ ♦ సేసియిడుము.
ఇద్దఱుఁ జెలంగి నడపుద ♦ మిద్ధగతుల. 34

తే. అనుచు మామయొఱింగింప ♦ నల్లుఁ డరిగి
సకలసైన్యంబులను రెండు ♦ సమములైన
వ్యూహములుగాను దీరిచి ♦ యోధవరుల
కెచ్చరిక దెల్పి శౌరిని ♦ హెచ్చరించె. 35

ఉ. అప్పుడు శౌరి శౌరికిప్రియ ♦ నద్భుతరీతి నలంకృతాంగుఁడై
చప్పనహేషతోఁ జెలఁగు ♦ చారుహయంబున నెక్కి కాంతితో
నొప్పెడు చంద్రహాసమును ♦ యోధులు మెచ్చఁగఁ జేతఁ దాల్చి తా
నప్పునఁ గోరుసేనలకు ♦ నాజ్ఞయొసంగెను ధాటితోఁ జనన్. 36

తే. అపుడు భేరీవిరావముల్ ♦ హర్షమొసఁగెఁ
బటహకాహళ రవములు ♦ పర్వమిడియె
వీరభట సింహనాదముల్ ♦ వేడ్కఁగొలిపెఁ
జటులతరధాటితో నేగె ♦ సైన్యచయము. 37

క. అంతన్విజయేంద్రుఁడు దా
నెంతయుఁ బ్రవిమలపుభక్తి ♦ నీశ్వరుమదిలోఁ
జింతించి యుద్ధమునకై
స్వాంతమ్మడరంగ నపుడు ♦ సన్నాహుండై. 38

ఉ. చెంగున నెక్కి గుఱ్ఱమును ♦ జేతను ఖడ్గము దాల్చి సేనలన్
సంగరధాటికిం గొలిపి ♦ చారుతరంబగు ధంధణార్భటిన్
బొంగుచు వెంట నంటిచనె ♦ భూరిపరాక్రమ రేఖ శోభిలన్
సింగము హస్తిపైఁ జనెడు ♦ చెన్నున వీరుల నెచ్చరించుచున్. 39

తే. శౌరివిజయేంద్రులివ్విధి ♦ సమరమునకు
వచ్చువిధమును విని సార్వ ♦ భౌముఁ డంత
వీరరణధీరు విజయేంద్రు ♦ పైకి నుఱుకఁ
బంచి శౌరినిఁ దాఁ దాఁక ♦ నెంచి యపుడు. 40

ఉ. తెల్లని తేజి నెక్కి కడుఁ ♦ దెల్లని దుస్తులఁ దాల్చి మేనిపైఁ
దెల్లని కాంతులీనునొక ♦ దివ్యతరంబగు ఖడ్గమూనితన్
గొల్లఁగ సేనలెంతయును ♦ గొల్వఁగ నేగెను ధంధమార్భటిన్
జల్లన వైరిగుండెలు వె ♦ సన్ బగులంగను శౌర్యమూర్తియై. 41

క. తనవెంటను రణధీరుఁడు
గొనివేలకొలంది బలముఁ ♦ గుపితుండగుచున్
ఘనుఁడగు విజయేంద్రునిపైఁ
జనియెన్ క్షోణీతలంబు ♦ చలియించుగతిన్. 42

ఆ. చక్రవర్తిసేన ♦ చనుదెంచెనో లేదో
శౌరియడరుఁడనుచు ♦ సైన్యములకు
నాజ్ఞసేసి తాను ♦ నత్యంత శౌర్యంబుఁ
జూపఁదొడఁగె రిపుల ♦ యేపుదఱఁగ. 43

చ. నిముసములోన శీర్షములు ♦ నిండెరణాంగణమందు నెత్తురో
యమితముగాఁ బ్రవాహమయి ♦ యంతటఁ బాఱఁగఁ జొచ్చె నేలపై
సమదగజంబులుం దొరలెఁ ♦ జప్పునఁ గూలెను ఘోటకావళుల్
ప్రమదము మీఱ శౌరి తన ♦ భవ్యబలంబును మెచ్చె నార్చుచున్. 44

చ. అదిగని సార్వభౌముఁడు మ ♦ హోగ్రహమున్ వహియించి యద్దిరా
మదమని యార్చి ఘోరముగ ♦ మార్కొని తానును మాడఁ జొచ్చినన్
చెదరెను వైరిసైన్యములు ♦ చెచ్చెర శౌరినిఁ బట్టె నాతఁడున్
మెదలక వాల్చి శీర్షమును ♦ మేదినిఁ జూచుచుఁ బోయె దాయతోన్.

తే. ఇట్లు శౌరినిఁ జెఱఁగొని ♦ యొసక మెసఁగ
సార్వభౌముఁడు రణధీరు ♦ సలుపు దురముఁ
గనెడు వేడుక నావంకఁ ♦ జనియె నార!
జయము చింతల మఱపింపఁ ♦ జాలునుగద. 46

చ. అటు రణధీరుఁ డుగ్రుఁడయి ♦ యవ్విజయేంద్రుని దాఁక నాతఁడున్
బటుతర బాహుశక్తియును ♦ భవ్యపరాక్రమ లీలఁ జూపినన్
బటిమను వీడి చేవ చెడి ♦ పాఱెను ఫౌజులు దండనాథుఁడున్
గటకట! యెట్టి పాటనుచుఁ ♦ గ్రచ్చఱ సేన మరల్చె నాజికిన్.

తే. మేఘములఁ బోలెఁ గ్రమ్ముచు ♦ మీఁదికెగసి
వచ్చు వైరులకును జండ ♦ వాయువట్టు
లేచి పోఁద్రోసి యవ్విజ ♦ యేంద్రుఁ డార్చె
మాతుఁడొకింత చింతిల్లి ♦ మరలఁ ద్రోసె. 48

తే. కొండవలె మీఁదఁ బడు శత్రు ♦ కోటి కెల్లఁ
దాను శతకోటివలె నిల్చి ♦ తఱిమి వైచి
పొల్చె నవ్విజయేంద్రుఁడు ♦ భూరియశుఁడు
మరగియును వైరిదండుల ♦ మఱలఁ గొలిపె. 49

తే. చీఁకటులు గ్రమ్మినట్టులు ♦ చిత్రరీతి
నన్నిదెసలను శత్రువు ♦ లలమికొనినఁ
బ్రబలతేజంబు చేవానిఁ ♦ బాఱఁద్రోలి
వఱలె విజయేంద్రుఁ డా గ్రీష్మ ♦ భానుపగిది. 50

తే. ఎన్నిమాఱులు ద్రోసిన ♦ నన్నిమాఱుల్
తఱుముచుండెడు విజయేంద్రు ♦ ధాటిఁ జూచి
జెగ్గిలిన రణధీరుని ♦ భీతి మాన్చి
సార్వభౌముఁడు శౌర్యంబుఁ ♦ జక్కఁ గొల్పె. 51

ఉ. ఆ రణధీరుఁ డప్పుడు మ ♦ హాహవదోహలుఁడై చెలంగుచున్
జేరి రణాంగణంబు తన ♦ చేతికొలందిగ వైరిసేనలన్
దారుణరీతిఁ గూల్చియుఁ గ ♦ దన్ విజయేంద్రుఁడు పూనితాఁకినన్
న్బాఱెను నొక్కటే పరుగు ♦ నన్ రణధీరుఁడు భీరువై వడిన్. 52

తే. అంత నసహాయశూరుఁడై ♦ యలరు వాని
వీరు నవ్విజయేంద్రుని ♦ విజయనముని
శౌర్యమును మెచ్చి నృపపతి ♦ సత్కరింప
నెంచి యాతనికడకుఁ దాఁ ♦ బంచె నొకని. 53

తే. పంప నవ్విజయేంద్రుఁడు ♦ భవ్యయశుఁడు
దాను గోరినవెల్లను ♦ దారమతిని
నిచ్చు కోరిక గలదేని ♦ వచ్చెదనని
చెప్పి పంపిన మందారుఁ ♦ డొప్పియంత. 54

తే. అతనిఁ గొనిరాఁగ రణధీరు ♦ నంపె నాతఁ
డెంతయును వైభవంబున ♦ నిభముమీఁద
సంతసము మీఱఁ గాఁ దెచ్చి ♦ చక్రవర్తి
కడకుఁ జేర్చిన నాతఁడు ♦ గద్దుఁ బ్రియమున. 55

తే. చారుతర పీఠ మొసఁగియో ♦ శౌర్యజలధి
నిన్నుఁ బోలిన వీరునే ♦ నెన్నఁడుఁ గనఁ
గోరు నీకోర్కెలెల్లను ♦ గూర్మి నిత్తు
ననిన విజయేంద్రుఁ డెంతయు ♦ హర్షమంద. 56

క. చెఱనున్న మాన్యపాలుని
ధరణీధవచంద్ర వదలి ♦ దయ చూపుమనన్
సరగున శౌరిని నాతని
సరసన్ రప్పించియుంచె ♦ సమపీఠమునన్. 57

ఆ. అంత సార్వభౌముఁ ♦ డవ్విజయేంద్రుని
నెలమితోడఁ గని మ ♦ ఱేమికోర్కె
కలదో తెలుపుమన్నఁ ♦ గరకంజములు మోడ్చి
నను ననుగ్రహింపు ♦ జనకునొసఁగి. 58

తే. అనిన నాశ్చర్యమగ్నుఁడై ♦ యన్నరేంద్రుఁ
డన్న! నీవంటిశూరునిఁ ♦ గన్నవానిఁ
దెలుపుమన విజయేంద్రుఁడు ♦ దేవవినుము
ధర్మపాలుఁడు నాతండ్రి ♦ ధర్మమూర్తి. 59

తే. అనినహర్షంబు నాఁపంగ ♦ నలవిగాక
గద్దియనుడిగ్గి విజయేంద్రుఁ ♦ గౌఁగిలించి
సింహమున కెప్పుడునుభువి ♦ సింహమెకద
పుట్టుననియుబ్బి పలుకుచు ♦ భూవరుండు. 60

తే. తత్క్షణంబున రప్పించి ♦ ధర్మపాలు
నచటి విజయేంద్రునింజూపి ♦ యార్యవినుత
నిన్నుఁజెఱనుండి విడిపింప ♦ నెన్నఁగాని
భూరిశౌర్యంబుఁ జూపిన ♦ పుత్రుఁడిదిగో. 61

తే. అనిన జనకునివరపాద ♦ వనజములను
వ్రాలి విజయేంద్రుఁడానంద ♦ వార్ధిమున్గి
మత్తగోలంబరాజంబు ♦ మాడ్కి నున్నఁ
బలికె జనకుండు తనయులే ♦ వంగనెత్తి. 62

ఉ. వింతగ శౌర్యమున్నఱపి ♦ వీరవరేణ్యులు మెచ్చఁబోరియ
త్యంతము దావహంబగు మ ♦ హాయశముంగడియించి మించినన్
శాంతమహాసముద్రమున ♦ సారెకుఁ దేలఁగఁజేసి తౌరనీ
వెంతటివాఁడవైతి విజ ♦ యేంద్రకుమార వివేకసాగరా! 63

తే. అనుచుఁగౌఁగిటఁజేర్చియో ♦ యనుఁగుబిడ్డ
భద్రభద్రమ సరళకు ♦ భవ్యయశకు
సేమమాయన వినిసార్వ ♦ భౌముఁడపుడు
వగచుచును ధర్మపాలుని ♦ మొగముఁజూచి. 64

తే. భద్రనడిగెదు నీకునా ♦ భవ్యచరిత
జాడదెలిసినఁ జెప్పవే ♦ సాధువినుత
యనిన నేనేమెఱుంగను ♦ దనయుఁడితఁడు
దెలిసియుండంగ నోపును ♦ దేవయనిన. 65

తే. సార్వభౌముఁడు విజయేంద్రు ♦ సరగఁజూచి
భద్రజాడ యెఱుంగుదే ♦ భవ్యకీర్తి
యనిన భూపాలురిర్వురు ♦ నలరనిట్లు
తెలిపె విజయేంద్రుఁ డంతయుఁ ♦ దేటపడఁగ. 66

క. మీరలు జనకునిఁ జెఱఁగొన
హారావళిఁ జేరియుంటి ♦ మచ్చటనేనున్
జారుమతి మాతసరళయుఁ
గారుణ్యాంబునిధిభద్ర ♦ గడపుచు దినముల్. 67

క. మాతసుశిక్షను బెరిఁగితి
నాతల్లియనుజ్ఞఁ గాంచి ♦ యటరంగపురీ
నేతను శౌరినిఁజేరితి
నీతీరునఁ గార్యజాత ♦ మెల్లనడపితిన్. 68

క. ఇంతకు భగవంతునిదయ
యెంతయుఁ గారణముగాన ♦ నెచ్చినభక్తిన్
జింతింతము మనమనముల
నింతింతనరాని యట్టి ♦ యీశ్వరుమహిమల్. 69

తే. అనిన నుర్వీశులిర్వురా ♦ యనఘుమెచ్చి
శౌరికెంతయు సత్కృతి ♦ సలిపిరంత
సరళభద్రలఁ గొనిరాఁగ ♦ సంభ్రమమునఁ
బైఁడి యందలముల సార్వ ♦ భౌముఁడంపె. 70

ఆ. అంతఁ జక్రవర్తి ♦ యాధర్మపాలునిఁ
జూచి యిట్టులనియె ♦ శుద్ధచరిత
పెట్టరానిపాట్లఁ ♦ బెట్టినవాఁడను
అంతకుఁడను ఘోర ♦ హంతకుఁడను. 71

తే. సరళ నా కారణమ్మున ♦ జాలిఁబడియె
భద్ర నాకతమునఁ జాల ♦ బాధపడియె
శౌరి ననుఁబట్టి యింతక ♦ ష్టమ్ము వడియె
నకటా! యిన్నిటికి మూల ♦ మైతి నేను. 72

ఆ. అనుచుఁ బరితపించు ♦ నా సార్వభౌముని
వంతఁ జూచి ధర్మ ♦ పాలుఁ డంతఁ
గీడులోన మేలు ♦ గీలించు పరమేశు
మఱచి యిట్లు మీరు ♦ మఱుఁగఁదగునె. 73

తే. అనుచు నోదార్చె నంతట ♦ నందఱరిగి
మాళవేంద్రుని నగరాన ♦ మానవతుల
సరళ భద్రలరాకకై ♦ చాలఁదమిని
నెదురు చూచుచునుండి రు ♦ ర్వీశతిలక. 74

సీ. అక్కడఁ గొండ్సై ♦ నొక్కదినమ్మునఁ
బురుషుఁ డొక్కఁడువచ్చి ♦ సరళఁజూచి
యమ్మ! చొక్కపుపైఁడి ♦ యందలమ్ములు రెండు
సార్వభౌముఁడు పంపె ♦ సరగ మీకు
ననినలోఁ గలఁగియు ♦ నామెధైర్యమునూని
కమ్మయేదైనను ♦ గలదె యనిన
విజయేంద్రుఁ డన్మహా ♦ వీరుఁడిచ్చెను దీని
ననుచుఁ జేతను బెట్టె ♦ నతఁడు లేఖ

నంత హర్షలతయు ♦ నాభద్రలరుదెంచి
కమ్మ యెవరువ్రాసి ♦ రమ్మయనుచుఁ
దన్నుఁజేరి మిగులఁ ♦ దమితోడ నడిగిన
సరళ బిగ్గరగను ♦ జదివెనిట్లు. 75

తే. అమ్మ! సర్వేశుకరుణచే ♦ నమరెజయము
సార్వభౌముఁడు జనకుని ♦ సత్కరించె
నెల్లరము మీదురాకకై ♦ యెదురుచూచు
చున్నవారము. ఇది పుత్రి ♦ విన్నపమ్ము. 76

కవిరాజవిరాజితము.

అనివినిపించిన ♦ నందఱు నీశ్వరు ♦ నప్పుడు చిత్తసరోజములన్
గనికొనియాడిరి ♦ గానము చేసిరి ♦ కాలముపుచ్చిరి ప్రార్థనలన్
ననలను దాల్చిరి ♦ నవ్వులఁ దేలిరి ♦ నవ్యఫలాళి భుజించి వెసన్
మనమలరంగను ♦ మాళవభూమికి ♦ మానినులేగఁ దొడంగిరటన్

ఆ. భద్రహర్షలతలు ♦ బాగుగా నొకయంద
లమ్మునెక్క సరళ ♦ నెమ్మిమీఱ
నొక్కయందలమ్ము ♦ నెక్కను బోయలు
ననలఁబోలె మోచి ♦ కొనుచుఁజనిరి. 78

ఆ. కొంతసేపుభద్రఁ ♦ గూడికూర్చుండును
గొంతసేపు సరళఁ ♦ గూడియుండు
నిట్లు హర్షలతయు ♦ నిద్దఱను హర్ష
మిడుచునుండెఁ గూర్మి ♦ నెడపదడప. 79

తే. హర్షలత తన్నుఁ జేరిన ♦ యపుడుభద్ర
బాల! చూడవె యిదినీవు ♦ పడ్డచోటు
అదిగో విజయేంద్రుఁ డప్పులి ♦ నట్టెచంపి
యాతతాయా నిన్ను రక్షించి ♦ నట్టిచోటు. 80

ఆ. అనిన హర్షలతయు ♦ నామె వంకనుజూచి
నాదు జనకుకడను ♦ నన్నుఁగూర్చి
యద్దయాకరుండు ♦ హర్షంబు మీఱఁగాఁ
జెప్పియుండునేమొ ♦ చిత్రచరిత. 81

తే. అనిననాభద్రి కోడలి ♦ నలరఁజూచి
యమ్మనినుఁగూర్చి యేమియు ♦ నతఁడెఱుఁగఁడు
గాన నెట్టులు దెలుపంగఁ ♦ గలఁడుచెపుమ
కాక యాతఁడు నిష్కామ ♦ కార్యపరుఁడు. 82

తే. అమ్మహాత్ముని సుగుణగ ♦ ణమ్ములెన్న
నలవిగా దాతనికి సాటి ♦ యతఁడె జగతి
నన్నయెఱుఁగఁడు నీవిట ♦ నున్నమాట
యందలమ్ముల రెంటినే ♦ యంపియుంట. 83

ఆ. అనినహర్షలతకు ♦ నవ్విజయేంద్రుని
యందుఁజెప్పఁగాని ♦ యంత ప్రేమ
మనసునందుఁ గలిగె ♦ మఱియది పొంగనాఁ
గనులనుండి జాఱెఁ ♦ గంకణములు. 84

తే. అంతఁ దాహర్షలతపోయి ♦ యాసరళను
సరస సల్లాపములఁ దేల్చి ♦ చారుఫణితి
మాళవము చేరువగుటను ♦ మరలివచ్చి
పట్టరానట్టి తమితోడ ♦ భద్రిఁజేరె. 85

తే. అన్న తన్నెట్లుచూచునో ♦ యనెడుభీతి
భద్రినెలవెలఁ బోయిన ♦ బాలచూచి
యత్తనినుఁగూర్చి మాతండ్రి ♦ యడలుచుండు
నీవుభయపడకమ్మ ని ♦ న్నెమ్మిఁగాంచు. 86

తే. అనుచునోదార్చుచుండఁ బూ ♦ ర్వాద్రి కడకు
నేఁడువింతలలో వింత ♦ నెగడునంచుఁ
జూచువేడ్కను జనుదెంచె ♦ సూర్యుఁడంతఁ
బల్లకులు రెండు పురములో ♦ పలికివచ్చె. 87

తే. సరళయుండిన పల్లకి ♦ సత్వరముగ
ధర్మపాలుని మేడకుఁ ♦ దరలిపోయె
హర్షలత భద్రిలుండిన ♦ యందలమ్ము
నార్వభౌముని సౌధరా ♦ జమును జేరె. 88

తే. ధర్మపాలుఁడు శౌరితోఁ ♦ దనయుతోడ
సరళరాక నిరీక్షించి ♦ సంభ్రమమున
మెట్లదరినిల్చి యుండ నా ♦ మెలఁతమిన్న
పల్లకినిడిగ్గి యెలమితో ♦ భర్తఁగాంచి. 89

తే. కాళ్ళఁదావ్రాలి కన్నీటఁ ♦ గడుగుచుండ
ధర్మపాలుఁడు హర్షాశ్రు ♦ ధారచేత
నామె కభిషేకమొనరించి ♦ యలరుచుండి
యెంతయును బ్రీతితోనెత్తి ♦ యిట్లుపలికె. 90

చ. పరమపతివ్రతాసరళ ♦ భవ్యచరిత్రవు నీవుపుత్రునిన్
నిరుపమ శౌర్యవంతునిగ ♦ నిర్మలధర్మపథానువర్తిఁగాఁ
గరమనురక్తిఁజేసితివి ♦ కష్టములన్నిటి కోర్చిభర్తదా
శరణమొసంగి నట్టిసతి ♦ సర్వవిధంబులఁ బ్రోచిమించితౌ. 91

తే. అనినఁ బతిఁ జూచిసరళయో ♦ యమలచరిత
యినునికిరణాళి యెంతయు ♦ నిందునందుఁ
బ్రతిఫలించెడు కరణిస్వ ♦ భావముగను
బతిగుణమ్ములె సతియందుఁ ♦ బ్రతిఫలించు. 92

తే. అనియనంతరమునఁ దన ♦ యన్న కెరఁగి
యుచితరీతిని నుపకృతి ♦ నుగ్గడించెఁ
దనయుఁడెంతయు భక్తితోఁ ♦ దనకు మ్రొక్కఁ
బ్రకట కరుణాకటాక్షమా ♦ లికలఁదనిపె. 93

తే. అంతనందఱు భర్మహ ♦ ర్మ్యాగ్రిమందుఁ
జేరిభగవంతు ననుపమ ♦ చిత్రమహిమ
లెంచిరెంతయు నెలమితో ♦ నెసఁగుచుండి
రిచట రారాజు భద్రకై ♦ రెంతయుఁదమి. 94

తే. మోసలను వేచియుండఁగా ♦ ముదముమీఱ
నందలముఁ దెచ్చిదించిరి ♦ యందునుండి
మించుమించినయట్టులు ♦ మెలఁతయొకతె
వచ్చితనమీఁదఁ బడుచువి ♦ భ్రమముఁగొలిపె. 95

తే. ఇంతలో భద్రతనకాళ్ళ ♦ కెరఁగినిలిచె
నట్లుతనమీఁదఁ బడినయా ♦ యన్నుమిన్న
నతఁడు చక్కఁగ నీక్షింప ♦ హర్షలతగ
నగపడిన మగ్నుఁడయ్యెమ ♦ హాద్భుతాబ్ధి. 96

తే. మాటిమాటికిఁ జూచును ♦ మాటలుడుగు
నత్యమో లేకయిది నాకు ♦ స్వప్నమొయను
వ్యాఘ్రముఖమునఁ బడినట్టి ♦ బాలయేడ
బ్రదికివచ్చుట యిదియేడ ♦ భ్రాంతియనును. 97

తే. ఇట్లుకొంత వితర్కించి ♦ యెదుటనున్న
హర్షలతఁజూచి నిజముగా ♦ హర్షలతవె
యనిన నాహర్షలతయనె ♦ జనకుఁగాంచి
యంతకంతకు నాశ్చర్య ♦ మతిశయిల్ల. 98

తే. హర్షలత నేను నాఁడు ని ♦ న్నడవిలోన
వదలి హయమెక్కి పోవుచో ♦ వ్యాఘ్రముఁ గని
బెదరి గుఱ్ఱము ననుఁ గడు ♦ వేగముగను
దూరముగఁ దీసికొనిపోయి ♦ త్రోసె నవని. 99

తే. మూర్ఛవోయితి నంతలోఁ ♦ బులి మహోగ్ర
గతిని గుఱ్ఱంబుపై దూఁకి ♦ గండుమీఱి
చంపి భక్షించుచుండెను ♦ జనక వినుము
మీఁదికత యత్త తెలుపును ♦ మీరు వినుఁడు. 100

తే. అనిన మందారుఁ డోభద్ర ♦ యాగ్రహంబు
నెల్ల విడనాడి మన్నించి ♦ యెలమితోడ
నింతయును వీడకంతయు ♦ నెఱుకసేసి
మోదవార్నిధిలోపల ♦ ముంపవమ్మ. 101

తే. అనిన సాదరమున భద్ర ♦ యన్నవినుము
నీవు కినిసిన కతమున ♦ దేవదేవు
మహిమ లెంతయుఁ జూచెదు ♦ మహిమ నాకుఁ
దక్కెఁగావున మీకుఁ గృ ♦ తజ్ఞురాల. 102

సీ. మీరలు ధర్మపాలు నటు ♦ మించి చెఱఁగొన నేను నావిధిఁ
దూఱుచుఁ బొక్కుచున్ననను ♦ దుఃఖమునుండితరింపఁజేయఁగాఁ
గూరిమి మాళవేంద్రుసతి ♦ గొబ్బున నా కభయంబు నిచ్చి తా
ధీరతఁ బుత్రితోడ నను ♦ దీనను దోకొనిపోయి కానలోఁ. 103

క. హారావళి గిరిపై మము
ధారాళంబైన కరుణఁ ♦ దద్దయుఁ బ్రోచెఁ
ధీరుగ రణశూరునిగను
దారునిగాఁ జేసెఁ దనయు ♦ ధర్మాత్మునిగాఁ. 104

క. తనయన్న శౌరిసాయముఁ
గని మీఁపైఁ గవిసి జయముఁ ♦ గాంచి తన పతిన్
గొనిరమ్మని విజయేంద్రునిఁ
దన తనయుని నంపె నతఁడు ♦ ధైర్యోద్ధతుఁడై. 105

క. చని గిరి దిగి కాననమునఁ
గని గుఱ్ఱముఁ దినెడు పులిని ♦ ఖండించి వడిన్
గనుఁగొనె నచ్చెరువందిన
మనమున మూర్ఛిల్లినట్టి ♦ మన హర్షలతన్ 106

ఆ. అంత మరలి జనని ♦ కంతయుఁ దెల్పిన
నతనివెంట వచ్చి ♦ హర్షలతను
సరళ దేర్చి కాచె ♦ సాధ్వీశిరోమణి
యామె సుగుణగణము ♦ లేమిచెపుదు. 107

తే. మీఁదివృత్తాంత మెల్లను ♦ మీకెఱుక
యనుచుఁ దెల్పిన మందారుఁ ♦ డలరి యలరి
యమలభద్రను దాఁగొని ♦ యాడియాడి
నెమ్మితో హర్షలత తల ♦ నిమిరి నిమిరి. 108

చ. తనపరువేమిచూడక యు ♦ దారత మాళ్వనపాలు పాలికిన్
జని సరళాసతీమణికిఁ ♦ జక్కఁగఁ జాఁగిలి మ్రొక్కి సాధ్వీరో
నిను నుతియింపనేరుతునె ♦ నేరములెల్ల క్షమింపవమ్మ నా
యనుజతనూజలన్ మనిచి ♦ నట్టి కృపామృతవార్ధి వమ్మరో.

క. అను సార్వభౌముఁ గనుఁగొని
యనఘా నీ విట్లు మమ్ము ♦ నగ్గింపంగాఁ
జనునే పరమేశ్వరు కృప
మనయందఱపైనఁ గురియ ♦ మనుదుముగాదే. 110

క. అని సరళపలుక నాతఁడు
గనుఁగొని విజయేంద్రు వంకఁ ♦ గారుణ్యనిధీ
నిను నేమని పొగడుదు నా
తనయకుఁ బ్రాణంబు నిడిన ♦ దాత విధాతన్. 111

ఆ. అనినఁ దెల్లపోయి ♦ యవ్విజయేంద్రుఁడు
సార్వభౌముఁ జూచి ♦ సత్యముగను
నేను గావలేదు ♦ నీపుత్రి నెప్పుడు
నూరకేల నన్ను ♦ నుగ్గడింప. 112

ఆ. అనినఁ దనయుఁ జూచి ♦ యాసరళా దేవి
నాఁడు పులినిఁ జంపి ♦ నాకు నీవు
మూర్ఛమున్నినట్టి ♦ పొలఁతిఁ జూపితిగద
యామె యితని సుతర ♦ హర్షలతర. 113

ఆ. అనినఁ దల్లిపలుక ♦ లాలించివిజయేంద్రుఁ
డూరకుండెనంత ♦ నుచితరీతి
ధర్మపాలునరసి ♦ దయశౌరిఁ గన్గొని
చక్రవర్తిమరలె ♦ సౌధమునకు. 114

ఆ. అంతభద్రవచ్చి ♦ యన్నను దాఁ జూడ
నెంతచిత్రమమ్మ ♦ యీశు మహిమ
యనుచు దేవుఁ దలఁచి ♦ యాసార్వభౌముండు
భద్రకిట్టులనియె ♦ భవ్యభణితి. 115

ఆ. తల్లిపూజ్యురాలు ♦ తండ్రియు ధన్యుండు
ఎల్లసుగుణములకు ♦ నిల్లుఁ బోలి
యలరుచుండు పుత్రుఁ ♦ డవ్విజయేంద్రుఁడు
వీరిచుట్టఱికము ♦ విజయకరము. 116

తే. హర్షలత విజయేంద్రుని ♦ హర్షమతిని
దనకుఁ బ్రాణంబొసంగిన ♦ ధన్యయిశుని
దేవియగుటకు నొప్పనే ♦ తెలుపుమనిన
నన్న ! యతఁడన్నఁ బ్రాణమ్ము ♦ హర్షలతకు. 117

తే. అనుచుభద్ర యొజింగింప ♦ నాత్మనలరి
సచివురణధీరుఁబిలిచి యో ♦ సఖుఁడపోయి
కనుఁగొనుము ధర్మపాలునిఁ ♦ గలసిమెలసి
వేడ్కఁగలదేమొ నాతోడ ♦ వియ్యమంద. 118

తే. అనుచు మందారుఁడంపిన ♦ నయ్యమాత్యుఁ
డేగి మాళవభూపతి ♦ నేకతమునఁ
గలసినంగతులన్నియుఁ ♦ దెలుప నతఁడు
సతిసుతులఁగాంచి యోజించి ♦ సమ్మతించె. 119

సీ. ఆవార్త చెవిసోఁక ♦ నాసార్వభౌముండు
హర్షమ్ముతోఁ బొంగి ♦ యతులగతుల
నగరంబుఁ గైసేసి ♦ నరనాథులందఱ
రప్పించి విడుదుల ♦ నొప్పనుంచి
శృంగారలక్ష్మికి వ ♦ సించు మందిరమునఁ
బెండ్లిమండపమును ♦ వింతఁగూర్చి
వివిధవాద్యమ్ములు ♦ విమల స్వనమ్ముల
వీనులవిందు గా ♦ వింపఁజేసి
హర్షలత హర్షలతయన ♦ నలరునట్లు
మణిమయాభరణమ్ముల ♦ మహిమఁగొలిపి
భద్రితనకెంతయును నాయ ♦ పడుచునుండ
జనులనందఱ నానంద ♦ జలధిఁ దేల్చె. 120

తే. అంతయును సిద్ధమనితెల్పు ♦ నదురువేట్లు
పేరిల భేరీరవంబులు ♦ లీలమ్రోయ
సర్వభూషణములఁ దాల్చి ♦ సంభ్రమించి
ప్రీతిఁ దలిదండ్రులకు మ్రొక్కి ♦ పెండ్లికొడుకు. 121

సీ. కుంజరమ్ములనెక్కి ♦ కూర్మితో నిరువంకఁ
దండ్రియు శౌరియుఁ ♦ దరలిరాఁగఁ
బైఁడియందలమెక్కి ♦ పరమసంతోషానఁ
బూజ్యురాలౌ మాత ♦ పొల్చిరాఁగ
నాశ్వికుల్ వెనుముందు ♦ నత్యంత భక్తితో
నంగరక్షకులయి ♦ యలరిరాఁగఁ
బూర్ణచంద్రుఁడు నింగిఁ ♦ బొంగితఁ జూడఁగా
బ్రజలువేడుక తోడ ♦ బలసిరాఁగ
భద్రికరిమీఁద మణిమయ ♦ ప్రభలనీను
పసిఁడియంబారి పైనుత్స ♦ వమున వెడలి
వైభవమ్మున శ్రీసార్వ ♦ భౌము గృహము
వచ్చిచేరెను మంగళ ♦ వాద్యమొలయ. 122

ఆ. అంతఁ జక్రవర్తి ♦ యవ్విజయేంద్రుని
సంభ్రమమునఁ దెచ్చి ♦ చారుమండ
పమునఁజేర్చె నంత ♦ భవ్యతేజముతోడ
హర్షలతయు వచ్చి ♦ యమలభక్తి. 123

తే. కరుణఁగాంచిన విజయేంద్రు ♦ చరణములను
జారువీక్షణపుష్పమం ♦ జరుల చేతఁ
బూజలొనరించి యొనరించి ♦ పూర్ణమైన
తనకృతజ్ఞతఁ జూపుచుఁ ♦ దనరుచుండె. 124

సీ. అప్పుడాచార్యుఁడ ◆ య్యుందతి హృదయానఁ
బరమేశ్వరుని భక్తిఁ ◆ బాదుకొల్ప
ధ్రువతారఁ జోలుచు ◆ ధ్రువముగా గార్హస్థ్య
ధర్మమ్ము లోపలఁ ◆ దనరుఁడంచు
నావసిష్ఠుని తోడి ◆ యా యరుంధతి మించి
యన్యోన్యమును బ్రీతి ◆ నలరుఁడనుచు
నెల్లరుదీవించి ◆ యెలమితోఁ బువ్వులు
జల్లనఁ దమమీఁదఁ ◆ జల్లుచుండఁ
వధువువరుఁడును భగవంతు ◆ భక్తిఁదలఁచి
దృఢతరంబగుమతినిఁ బ్ర ◆ తిజ్ఞ సలిపి
పాణిపీడనమును సప్త ◆ పదిని జరపి
పెద్దలకు మ్రొక్కి పొల్చిరి ◆ పీఠములను. 125

ఉ. అప్పుడు రాజులందఱును ◆ హర్షముతోఁ దను జూచుచుండఁగాఁ
జప్పున రాజరాజుతన ◆ చారుకిరీటముఁ దీసి ప్రీతితో
నొప్పుగ నల్లుశీర్షమున ◆ నూర్జితరీతినిఁ జక్రవర్తివై
యొప్పుమటంచుఁ బెట్టెఁదనఁ ◆ యోగ్యతనందఱు మెచ్చునట్లుగాఁ

ఆ. అంతఁ గుసుమవర్ష ◆ మంతటఁ గురిసెను
విజయభేరి మ్రోసి ◆ వేడ్కఁ గొలిపె
జనులు సలుపునట్టి ◆ జయజయనాదముల్
కొలఁదిమీఱె భద్ర ◆ కోర్కె దీరె. 127

తే. హర్షలతవిజయేంద్రుల ◆ హర్నిశంబు
నేకహృదయంబుతోఁ బర ◆ మేశుఁ గొల్చి
ప్రజలసౌఖ్యాబ్ధిఁ దేల్చుచుఁ ◆ బ్రబలుచుండి
శుభములెల్లను బడసిరి ◆ సూర్యభూప. 128

తే. ధర్మపాలుఁడవీవునీ ◆ ధర్మపత్ని
యెన్న సరళయె యవ్విజ ◆ యేంద్రుఁడనఁగ
నీసుపుత్రుండు గావున ◆ నిఖిలశుభము
లిచ్చి ప్రోచుతమిముఁ బర ◆ మేశ్వరుండు. 129

మాలిని.

సురుచిరగుణమూర్తీ ◆ శుద్ధమార్గప్రవర్తీ
విరతపరిజనార్తీ ◆ విద్వదానందమూర్తీ
అరితతిసమవర్తీ ◆ హర్షరాజానువర్తీ
పరమధవళకీర్తీ ◆ భక్తిసౌధాగ్రవర్తీ. 130

గద్య.

ఇది శ్రీ పరమేశ్వరకరుణాకలితలలితకవితాకలిత శ్రీ రామలక్ష్మాంబా బుచ్చివేంకయామాత్యతనూజాత సకలసజ్జనవిధేయ ఆదిపూడి సోమనాథనామధేయ ప్రణీతంబయిన శ్రీ విజయేంద్రవిజయంబను సుప్రబంధంబునందు సర్వంబును జతుర్థాశ్వాసము సంపూర్ణము.

Sujanaranjani Printing Works, Cocanada.

END OF TITLE